

## విప్లవోత్సాహంతో వార్షికోత్సవాలను విజయవంతం చేయండి

### -మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్

చర్ల, ప్రభాతవార్త : డిశంబర్ 2 నుండి 8 వరకు వారం రోజుల పాటు జరగనున్న వార్షికోత్స వాలను తెలంగాణ వ్యాప్తంగా విజయవంతంగా జరుపుకోవాలని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ బుధవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. తెలంగాణ వర్గ పోరాటాన్ని గిరిల్లా యుద్ధాన్ని విస్తృతం చేసి ప్రజాయుద్దాన్ని పురోగమించాలని, ప్రజాపునాదిని బలోపేతం చేస్తూ శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాటుక సమాధాన్ దాడిని ఓడించాలని అన్నారు. పిఎల్‌జీవోఏ చేసిన దాడులలో శత్రువు చేతికి చిక్కి బూటకపు ఎన్‌కౌంటర్‌లలో

2లో...


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# ప్రభాత వార్త

గురువారం 24, నవంబర్ 2022 | 16 పేజీలు


చెట్టమ్మకు పుట్టెడు దు:ఖాన్ని మిగిల్చి శ్రీనివాసరావు సెలవం టూ వెళ్లిపోయారు. అటవీ రక్షణ కోసం నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన ఆర్ఎఫ్ఓ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో బుధవారం నిర్వహించారు. శ్రీనివాసరావు స్వగ్రామమైన ఈర్లపూడి గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, అటవీ శాఖ అధికారులు భారీ సంఖ్యలో హాజరై అశ్రునయనాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, ఇంద్రకరణ్‌రెడ్డి స్వయంగా పాడె పట్టి శ్రీనివాసరావు సేవలను స్మరించుకున్నారు. ప్రాణ రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించినా తన భర్తను కాపాడలేకపోయారంటూ మృతుని భార్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుధాలు లేకుండా ఇక తాము విధులు నిర్వహించ లేమంటూ ఆటవీశాఖ అధికారులు శ్రీనివాసరావు అంత్యక్రియల సాక్షిగా మంత్రులకు తేల్చిచెప్పారు. అడవులను నరుకు తూ.. అధికారులను నరుకుతామంటే ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చోదని ఈ సందర్భంగా మంత్రులు తీవ్ర హెచ్చరికలు చేశారు. రఘునాథపాలెం, ప్రభాతవార్త



# అటవీ రక్షకుడికి.. అంతిమ వీడ్కోలు

- తండోపతండాలుగా తరలివచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులు
- ఈర్లపుడిలో మంత్రులు పువ్వాడ, ఇంద్రకరణ్ రెడ్డి నివాళులు
- అంతిమ యాత్రలో పాడె మోసిన మంత్రులు
- ప్రభుత్వం లాంఛనాలతో శ్రీనివాసరావు అంత్యక్రియలు

2లో..



## ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు హత్యకేసులో నిందితుల అరెస్టు

హత్య చేసిన ఇద్దరు గొత్తికోయలను పట్టుకున్న పోలీసులు

## హత్యపై అనుమానాలు

చంద్రుగొండ, ప్రభాతవార్త : ఫారెస్టు రేంజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివా సరావు మండలంలో స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ అడవులను కాపాడుతూ అడవులతో పాటు జంతువుల వేట ఆరికట్టడంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. అదే శాఖలో గతంలో పనిచేస్తున్న కొందరు అధికారులు పోడు కొట్టుకుంటున్న వారికి సహకరిస్తూ వారు ఇస్తున్న మామూళ్లకు అలవాటు పడి వారికి సహకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.



2లో..

# పేటలో.. అక్రమ లే అవుట్లు

- అసంపూర్తి అప్రూవల్స్‌తో ప్రజల అవస్థలు
- ఉమ్మడి ఎపి సర్కార్‌లో అంతులేని అవినీతి
- డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తం
- మురికి కూపాల్లో మగ్గుతున్న వినియోగదారులు
- "సుప్రీం" ఆదేశాల అమలుకోసం పౌరుల ప్రయత్నాలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఓ పద్ధతీ పాడూ లేకుండా ఎవరికివారు వాళ్ళ ఇష్టంవచ్చినట్లు గృహ నిర్మాణాలు చేపడితే..,అంతర్గత రహదారులు-డ్రైనేజ్-విద్యుత్-మంచినీటి అవసరం, వంటి అనేక మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకుండా పోతాయి. దానివల్ల తోటి పౌరసమాజానికి కూడా తీవ్ర అసౌకర్యాలు ఎదురవుతాయి. అందుకనే ప్రభుత్వాలు "లేఅవుట్" విధానాన్ని రూపొందించిన విషయం కొత్తగా చెప్పక్కర్లేదు. 33 నుంచి అవసరాన్ని బట్టి 40-60-100 అడుగుల విస్తీర్ణపు రహదారులు,

# ఎస్ఈ సారు.. ఇది మీకు తగునా.?



9లో...

- టెండర్లను పిలవకుండానే ఏకపక్ష నిర్ణయం
- లక్షల ముడుపులతో తీసుకొని గప్‌చుప్‌గా..
- కేటీపీఎస్ ఏడో దశ బ్రిక్స్ తయారీ ప్లాంట్‌లో గోల్‌మాల్
- స్థానికులకు దక్కని ఉపాధి అవకాశాలు
- పెద్దబాస్ ఆశీస్సులతో పదేళ్లుగా కొనసాగుతున్న ఎస్ఈ
- పూర్తి విచారణ చేయిస్తాం: డైరెక్టర్ అజయ్‌కుమార్

పాల్వంచ, ప్రభాతవార్త: పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందుతున్న పాల్వంచ పట్టణంలో ఇన్ని రోజులు మనం భూ కబ్జాలు, ఆక్రమణలు, అక్రమ వెంచర్లు, అమ్మకాలు చూశాం... కానీ ఇప్పుడు మాత్రం జిల్లాకే తలమానికంగా ఉన్న విద్యుత్ ఉత్పాదన కేంద్రంలో జరుగుతున్న గోల్‌మాల్ ఒక్కొక్కటిగా బయట పడుతోంది. అసలు అవినీతి, అక్రమాలు జరగడానికి ఆస్కారం లేదని అనుకుంటున్న కేటీపీఎస్‌లోనే అధికారులు చాపకింద నీరులా తమ అక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఎవరైనా సరే దొరకనంత వరకే దొరలా ఉంటారు... దొరికిన తరువాత అందరూ దొంగలే అని నిర్ధారణ అవుతుంది. కేటీపీఎస్ ప్రభావిత ప్రాంత ప్రజలకు ఉపాది అవకాశాలు కల్పించే లక్ష్యంతో యాజమాన్యం ఈ బ్రిక్స్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిందని, యాజమాన్యం అనుకున్న లక్ష్యాన్ని నీరుగార్చేందుకు కొంతమంది అధికారులు

# అటవీ రక్షకుడికి అంతిమ వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి..)

గుత్తికొయల దాడిలో మరణించిన ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో బుధవారం పూర్తయ్యాయి. శ్రీనివాసరావు స్వగ్రామమైన రఘునాధపాలెం మండలం ఈర్లపుడిలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు వేలాది మంది అంతిమ యాత్రలో పాల్గొని కన్నీటి విడ్కోలు పలికారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అంత్యక్రియల కార్యక్రమానికి మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, ఇంద్రకరణ్‌రెడ్డిలు హాజరై శ్రీనివాసరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించడంతో పాటు అంతిమ యాత్రలో పాడె పట్టారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. అదలా ఉండగా ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు హత్యను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుందని మంత్రులు స్పష్టం చేశారు. ఓ వైపు చెట్లను నరుకుతు అడు ్డకున్న అధికారులను కూడా నరుకుతామంటే ప్రభుత ్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పోడు భూముల సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ వైపు కృషి చేస్తున్న సమయంలో ఇటువంటి దాడులు జరగడం శోచనీయమని అన్నారు. అటవీశాఖ అధికారులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉటుందని మనోధైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. మృతుని శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాతో పాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 2లక్షల రూపాయల నగదును అందజేశారు. శ్రీనివాసరావు అంత్యక్రియల కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు రేగా కాంతరావు, తాతామధు సుదన్, రాములు నాయక్, మెచ్చా నాగేశ్వర్‌రావు, లింగాల కమల్‌రాజు, కోరం కనకయ్య, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఛీప్ కన్వర్వేటర్ డోబ్రియల్, సెక్రటరీ శాంతకుమారి, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఐటీడీఏ పీవో తదితరులు పాల్గొన్నారు.

### సీఎం స్పష్టమైన హామీ ఇస్తేనే విధులకు హాజరవుతాం...

శ్రీనివాసరావు అంత్యక్రియలకు హాజరైన ఫారెస్ట్ ఉద్యోగులు తమకు ఆయుధాలు ఇస్తేనే విధులకు హాజరవుతామని అన్నారు. అంతకు ముందు శ్రీనివాసరావుకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఇదే విషయాన్ని అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన ఇంద్రకరణ్‌రెడ్డి పువ్వాడ అజయ్‌లకు స్పష్టం చేశారు. మంత్రులు కూడా మీడియాతో మాట్లాడుతూ..ఫారెస్ట్ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇది చాలా దురదృష్టకర ఘటన అని సీఎం కేసీఆర్ కూడా దీనిపై చాలా సీరియస్‌గా ఉన్నారని వారు అన్నారు. ఉద్యోగుల ఆందోళన కూడా న్యాయ సమ్మితమైనదని మంత్రి అజయ్ కుమార్ అన్నారు.

## ఎఫ్ఆర్‌వో హత్యకేసులో నిందితుల అరెస్టు

**– హత్య చేసిన ఇద్దరు గొత్తికోయలు పట్టుకున్న పోలీసులు**

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త**

ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు హత్య ఘటనలో ఇద్దరు నింధితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్య చేసిన ఇద్దరు గొత్తికోయలను పట్టుకొని విచారించారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్ వివరాలు వెల్లడించారు. జిల్లాలోని చంద్రుగొండ మండలం పోకలగూడెం ఫారెస్టు బీట్‌లోని ప్లాంటేషన్ పనులను సందర్శించడానికి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ తేజావత్ రామారావు కలిసి వెళ్లారు. అక్కడ ప్లాంటేషన్ పనులను పరిశీలిస్తుండగా బెండాలపాడు గ్రామ పంచయాతీ పరిధిలోని ఎర్రబోడు గొత్తికోయ గుంపునకు దగ్గరలో ఉన్న ప్లాంటేషన్‌లో పశువులను మేపుతున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం అందుకున్న వెంటనే ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రామారావులు కలిసి బైక్‌పై సుమారుగా మద్యాహ్నం 12.30 గంటల సమయానికి అక్కడికి చేరుకున్నారు. ఎర్రబోడు గొత్తికోయ గుంపునకు చెందిన మడకం తులా, పోడియం నంగా అను ఇద్దరు అదే సమయంలో అక్కడ పశువులు మేపుతుంగా వారి వద్దకు వెళ్లి మొక్కలు నాశనం అవుతున్నాయని, పక్కకు వెళ్లి పశువులను మేపుకోమని వారికి చెప్పారు. ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు వారిని తన ఫోన్‌లో ఫోటోలు, వీడియోలు చిత్రీకరిస్తుండగా సేఎక్షన్ ఆఫీసర్ రామారావుపై మడకం తులా అను వ్యక్తి కర్రతో దాడి చేస్తుండగా వారిని అడ్డుకొని ఎందుకు కొడుతున్నారని అడుగుతుండగానే ఇద్దరు నింధితులు మడకం తులా, పోడియం నంగాలు మీ వీడియోలు తీస్తావా అంటూ ఇద్దరు తమ వద్ద ఉన్న వేట కొడవళ్లతో ఫారెస్టు రేంజర్‌పై దాడికి పాల్పడి విచక్షణా రహితంగా నరకడంతో ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు తీవ్ర రక్తస్రావంతో కింద పడిపోయారు. ఆ దాడిని ప్రత్యేకంగా చూసిన సెక్షన్ ఆఫీసర్ రామారావు భయంతో అక్కడి నుంచి పారిపోయి వెంటనే తనపై అధికారులకు సమాచారం అందించడం జరిగింది. అధికారులు వెంటనే ఘటనా స్థలానికి కారును పంపగా తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావు ఆ కారులో చంద్రుగొండ పీహెచ్‌సీకి తరలించడం జరిగింది. అక్కడ ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కిమ్స్ ఆస్పత్రికి తరలించగా 4.10 గంటల సమయంలో వైద్యులు పరీక్షించి ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు మరణించారని తెలిపారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రామారావు ఫిర్యాదు మేరకు చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని, అనంతరం జూలూరుపాడు సీఐ విచారణ చేపట్టి తన సిబ్బందితో బుధవారం ఎర్రబోడు గ్రామ శివారులో సీతారామ కాలువ కట్ట వద్ద నింధితులైన మడకం తులా, పోడియం నంగాలను అదుపులోకి తీసుకొని విచారించారు. వారిద్దరు నేరం ఒప్పుకున్నారు. హత్యానంతరం వారిరువురు అడవిలో పడుకొని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలోని తన స్వగ్రామానికి పారిపోవడానికి డబ్బుల కోసం ఎర్రబోడులోని తమ గుంపునకు వెళ్తుండగా వీరిని అరెస్టు చేయడం జరిగింది. పట్టుబడిన వీరి వద్ద నుంచి హత్య సమయంలో వారు ధరించిన దుస్తులు, దాడికి ఉపయోగించిన వేట కొడవళ్లను స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు., జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం వీరిరువురిని కోర్టునకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ వసంత్‌కుమార్, ఎస్సై విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్‌వో మృతిపై పలు అనుమానాలు

ఛత్తీస్‌గఢ్ నుంచి ఎర్రబోడు మీదుగా గంజాయి రవాణా జరుగుతున్నట్లు ఈ అక్రమ వ్యాపారానికి ఇదే శాఖలో కొందరు సహకరిస్తున్నట్లు సమాచారం. ఎఫ్ఆర్‌వో దృష్టికి చేరడంతో తమ పేర్లు బయట పడతాయి అనే భయంతో నింధితులకు సహకరించి ఉంటారని ఆరోపణలు వినపడుతున్నాయి.

# పేటలో అధికారిక “అక్రమ” లేఅవుట్లు

(మొదటి పేజీ తరువాయి..)

పక్కా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, అన్ని ప్లాట్లకూ 3ఫేజ్ విద్యుత్, పిల్లలు అడుకోవడానికి వీలుగా కొంత ఆలస్థలం, ఇలా మనం నివసించడానికి కావలసినవన్నీ ప్లాన్ చేసి, అవన్నీ ఉన్నాయోలేదో చూసుకుని, ప్రభుత్వమే నియంత్రిస్తూ “డిటిసిపి” అప్రూవల్స్ ఇస్తుంది. ఈ హంగులన్నీ ఉంటే ఇక దేనికీ చూసుకోకుండా కళ్ళు మూసుకుని ఈ వెంచర్లలో ఇళ్ళస్థలాలను కొనేసుకుంటారు. పట్టణాభివృద్ధి శాఖ నిపుణులే స్వయంగా ఈ మౌలిక సదుపాయాలన్నీ దగ్గరుండి అధికారికంగా సమకూర్చారనే ధీమా మనందరిలోనూ సహజం. కానీ ప్రత్యేక తెలంగాణా ఏర్పడకమునుపు అంటే 2010–2014 సంవత్సరాల మధ్య కాలంలో అశ్వారావుపేటలో వేసిన అప్రూవ్డ్ లేఅవుట్స్‌లో అంతా మోసమే జరిగింది. సమస్త సదుపాయాలుంటాయని ఆశించిన వినియోగదారులు ఈదగాకోర్ రియలెస్టేట్ తో నానా అవస్థలు పడుతున్నారు. ఇందులో ప్రధానంగా మొదటి భాగంగా..,అశ్వారావుపేట పంచాయతీలోని ఈ ఛీటింగ్స్ గురించి చెప్పుకోవాలంటే..,గుర్రాలచెర్వు రోడ్‌లోని రెండు వెంచర్లు ముందు వరుసలో ఉంటాయి. ఇందులోని లొసుగుల కోసం ఒక్క వ్యాసం మాత్రం చాలదు. కనీసం పది ఎపిసోడ్‌లు కావాలి. కాబట్టి ఈరోజు మురుగునీటి సౌకర్యం గురించి చెప్పుకుందాం.

### అప్రూవ్డ్ లేఅవుట్ వెంచర్‌లో డ్రైనేజీలెక్కడ ??

ఒక ప్రదేశంలో మనిషిఅనేవాడు ఓ ఇల్లు కట్టుకుని బతకాలంటే, ముందుగా చూడాల్సింది, ఆ కుటుంబం నిత్యం వినియోగించే మురుగునీటి ప్రవాహపు సౌకర్యం. మనం వాడిన వృధానీరు ఓ క్రమపద్ధతిలో పారుతూ ఎక్కడా నిల్వలేకుండా పోతుంటే, అప్పుడు మాత్రమే మనకుగానీ, లేదా మన ఇరుగుపొరుగువారికీ గానీ, ఏవిధమైన సమస్యలు ఉండవు. అదేగానీ ఇలాంటి అవకాశం లేకుండా ఎవరి ఇంటిముందు వారు వాడే నీరు రోడ్లమీదకు వచ్చేసి, ప్రజలకు తీవ్ర అసౌకర్యంతో పాటు దోమలు, పందులు పెరిగి అనారోగ్యానికి కూడా కారణమవుతున్నప్పుడు, ఇది ఖచ్చితంగా సమాజానికి గోడ్డలిపెట్టే. ఇప్పుడు అశ్వారావుపేటలోని ఈ అప్రూవ్డ్ లేఅవుట ్స్‌గా చెప్పబడుతున్న కాలనీల్లో అదే మురుగునీటి సమస్య తీవ్రతరమవుతున్నది. రియలెస్టేట్ వేసిన యజమానానులు, పక్కా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్‌లు నిర్మించకుండానే, నాటి టిడిసిపి అధికారులు కళ్ళుమూసుకుని అనుమతులు ఇచ్చేశారు. కాలక్రమేణా ఈ వెంచర్‌లో భవన నిర్మాణాలు పెరిగాయి. ప్రజల మురుగునీటి వాడకం కూడా విపరీతమైంది. ఇంకేముందీ..,పెద్దఎత్తున వేస్ట్‌వాటర్ రోడ్లవెంబడి ప్రవహిస్తూ అప్రూవ్డ్ లేఔట్లలో నివసించే వారికి అసౌకర్యంగా ఉన్నది. బహుళఅంతస్థుల భవనాల నుంచి వెలువడే మురుగునీటితో ఈ సమస్య మరింత పెరుగుతున్నది. చిన్నపాటి వాగులమాదిరి తయారయింది. గ్రామ పంచాయతీలు ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నాయి. వెంచర్ల యజమానులు ఆనాటి అధికారుల చేతుల్లో ఏం పెట్టారో తెలియదు గానీ, కనీస సౌకర్యాలు ఉన్నాయా లేదా అనేది చూడకుండానే, ఫైనల్ లేఅవుట్ ఆప్రూవల్స్ ఇచ్చేశారు. స్థలాలు అమ్మేసి అందరూ చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు ఇబ్బంది పడేది వినియోగదారులు. కాంక్రీట్ డ్రైనేజ్ (అండర్‌గ్రౌండ్) నిర్మించకుండా అసలు అనుమతులు ఇవ్వకూడదనే నిబంధనలున్నా..,నాటి గుడ్డి సర్కార్ ఇవేమీ పట్టించుకోలేదు. ఇప్పుడు నివాస సమూహాలు పెరిగిపోయాయి. ఐతే ఇప్పుడేం చేయాలనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ప్లాట్లు అమ్మినవారిని నిలబెట్టాలా అంటే బహుశా అందరూ అందుబాటులో ఉండకపోవచ్చు. ఉన్నా సమాధానం చెప్పకపోవచ్చు. ఇప్పుడు జేబులో డబ్బులు తీసి తిరిగి డ్రైన్స్ నిర్మించమంటే జరిగే పనికాదు. చూసినా చూడనట్లు వదిలేసిన నాటి అధికారులను పట్టుకుందామా అంటే అదీ అసాధ్యమే. మరి ఏం చేయాలి ? దీనికి సమాధానం మన దేశసర్వోన్నత న్యాయస్థానమే చెప్పడం జరిగింది. అదేంటో ఒక్కసారి గమనిద్దాం.

### సుప్రీంకోర్టు చూపిన పరిష్కారం :

ఇదే సమస్యమీద భారత సుప్రీంకోర్టు చెప్పిన ఓ తీర్పుని ప్రస్తుతం అశ్వారావుపేట గ్రామ పంచాయతీ వారు అనుసరించితీరాల్సిందే. విషయం ఏంటంటే..,“సివిల్ అప్పీల్ నెంబర్:1102/2019” ద్వారా రత్నేశ్వరప్రసాద్‌సింగ్ వర్సెస్ బంకా మున్సిపాలిటీ(బీహార్) ల మధ్యన జరిగిన న్యాయపోరాటంలో డ్రైనేజ్ విషయంలో ఓ నిర్ణయం వచ్చింది. ఈబెంచ్‌మార్క్ ఫైనల్ తీర్పు నేపథ్యాన్ని ఒక్కసారి పరిశీలిద్దాం. ఈ బంకా మున్సిపాలిటీలో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నందున, పౌరుల ఆరోగ్యం కూడా పాడవుతున్నదంటూ రత్నేశ్వరప్రసాద్‌సింగ్ అనే స్థానికుడు “ఓఏ–2 నెంబర్:233/2015” ద్వారా తొలుత నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసు వేస్తే, అక్కడ దాన్ని కొట్టేశారు. పిటిషనర్‌కి దీంట్లో “లోకల్‌స్టాండ్” లేదంటూ ఇంకా మరికొన్ని సాంకేతిక అవరోధాలను పొందుపరుస్తూ పిటిషన్‌ని కొట్టేశారు. ఈ నేపధ్యంలో రత్నేశ్వర్‌సింగ్ సుప్రీంలో అపీల్‌చేసుకున్నారు. ప్రొవిజన్స్ఆఫ్ సెక్షన్–14(1) ఆఫ్ ఎన్‌జిటి ఎక్ట్–2010 ని ఈ కేసులోని వాదోపవాదాల్లో ప్రధానంగా చేపట్టారు. పర్యావరణ, ప్రజారోగ్యం అనే రెండు ప్రధాన అంశాలు ఈ అస్తవ్యస్త డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా భ్రష్ఠుపడుతుందని పిటిషనర్ వాదించగా.., అందుకు సుప్రీం అంగీకరించింది. గౌరవ జస్టిస్ డివై చంద్రచూడ్ ( ప్రస్తుత భారత ప్రధాన నాయమూర్తి), జస్టిస్ అనిరుధ్‌బోస్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ సమస్యకు పరిష్కారం చూపింది. తక్షణం మురుగునీటి అవస్థకు తక్షణ పరిష్కారం చూపాలని, ఇందుకోసం కేవలం రెండు వారాల్లో నిపుణుల కమిటీ వేయడమే కాకుండా, రెండు మాసాల్లో ఓపద్ధతీ పాడూ లేని డ్రైనేజ్ సమస్యనుంచి ప్రజలను కాపాలడాలని ఆదేశించడం జరిగింది. దేశంలో ఎక్కడైనా ఇలాంటి పరిస్థితుల్లో ఆయా మున్సిపాలిటీలు, లేదా ఇతరత్రా ఏదేని స్థానిక సంస్థల అధికారులు ఈ తీర్పుని పాటించి తీరాల్సిందే కదా. అందుకనే ఈ “సైటేషన్” ఆధారంగా కొందరు పౌరులు అశ్వారావుపేట పంచాయతీమీద హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధపడుతున్నారు. అన్ని అధికారిక అక్రమ వెంచర్లలో మురుగునీటి సమస్యను సరిదిద్దాలంటూ డైరెక్షన్ కోరబోతున్నారు. అదే విధంగా అంతర్గత రహదారులు, విద్యుత్, గ్రీన్‌బెల్ట్‌ల దుర్వినియోగం, పంచాయతీలకు దఖలుపరచబడిన 33 అడుగుల రహదారుల దురాక్రమణ వంటి అనేక అంశాలపై రేపటినుంచీ ప్రభాతవార్త ప్రజాప్రయోజనార్ధం కథనాలను అందించడం జరుగుతుంది.

# విప్లవోత్సాహంతో వార్షికోత్సవాలను విజయవంతం చేయండి

కొద్ది మంది అమరులు కాగా .. మరికొంతమంది అనారోగ్యాలతో అమరులయ్యారని, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 130 మంది కామ్రేడ్‌లు అమరులయ్యారని, ఇందులో 36 మంది మహిళలు ఉన్నారని, తెలంగాణ ప్రాంతంలో కర్రెగుట్టపై గ్రేహౌండ్స్ బలగాలు చేసిన దాడిలో కామ్రేడ్ శాంత, భిక్షన్న, కైలాస్, దామాల్, కళ్ళు, సంతోష్, ప్రసళ్ళపాడు గ్రామం వద్ద జరిగిన దాడిలో వెన్నెలతో పాటు ఆరుగురు కామ్రేడ్స్ అమరులయ్యారని గుర్తుచేశారు. అమరులైన జవాన్లకు వారికి రాష్ట్ర కమిటీ తరుపున తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. 2022 నాటికి విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మించాలనే లక్ష్యంతో గడువు విధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మక సమాధాన్ పేరుతో విప్లవ దాడిని ప్రారంభించి ప్రజాయుద్దాన్ని నిర్మూలించలేకపోయాయి. మిలీషియా, పిఎల్‌జీఏ విస్తృతంగా పోరాడి శత్రువు దాడిని తిప్పికొట్టడంలో సఫలమయ్యారని అన్నారు. దోపిడి పాలకవర్గాలకు మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యం కలగానే మిగిలిందని, విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించడం ఎన్నటికి సాధ్యం కాదని, చారిత్రాత్మక సత్యాన్ని ప్రజలు అనేక సార్లు గుర్తుచేస్తూనే ఉన్నారు. మిలీషియా, పిఎల్‌జీఏ కలిసి గిరిల్లా చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా 31 మంది పోలీసులను మట్టికలిపించగా .. 154 మంది వరకు గాయపడ్డారు. ఆధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. దండకారణ్యంలో ఆదివాసీలను తరిమేసి అటవీసంపదను కొల్లకొట్టుకుపోవడానికి అనేక గ్రామాలలో క్యాంపులను నిర్మిస్తున్నారు. ఆదివాసీలు తమ మనుగడ కోసం ఈ పోలీసు క్యాంపులు నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున సమైఖ్యమై గత ఏడాది కాలంగా పోలీసు క్యాంపులు నిర్మిస్తున్న స్థలాలలో శిభిరాలు ఏర్పరుచుకుని మిలిటెంట్ పోరాటాలు చేశారని అన్నారు. దోపిడి సమాజాన్ని నిర్మూలించకుండా మన సమస్యలకు అంతిమ పరిష్కారం లేదని, నూతన సమాజం నిర్మించుకోవడం ద్వారానే ప్రజలకు, రాజకీయ అధికారం వస్తుందని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి పీడిత ప్రజల పక్షాన నిలిచిపోరాడుతున్న పిఎల్‌జీఏలో అధిక సంఖ్యలో ప్రజలు భాగస్వామ్యం అయ్యి దళారీ నిరంకుశ పెట్టుబడిదారి, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాలలో భాగమవ్వాలని, గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసి ఆపరేషన్ సమాధాన్‌ను ఓడించాలని జగన్ పేరిట పత్రికలకు విడుదలైన లేఖలో పేర్కొన్నారు.

# మత్తుకు బానిసై చిత్తవుతున్న యువత

**-1కేజి గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన మణుగూరు పోలీసులు**

*మణుగూరు రూరల్, ప్రభాతవార్త:*
చదువు, జీవిత లక్ష్యాల సాధనపై దృష్టిసారించాల్సిన యువత, వ్యసనాలకు అలవాటు పడి మత్తుకు బానిసై చిత్తవుతున్నారు. సిగరెట్ ఎక్కడైనా ఎప్పుడైనా తాగేయచ్చు. నిమిషాల్లో పూర్తి చేసేయచ్చు. కానీ అది మామూలుగా తాగితే కిక్కేముంటుంది. అందులోని పొగాకును తీసేసి గంజాయిని నింపుతున్నారు. గట్టిగా గుంజుతూ.. గమ్మత్తుగా పీలుస్తూ యంజమ్ చేస్తున్నారు. పోలీసుల కళ్లు కప్పి గుట్టు చప్పుడు కాకుండా నిషేధిత గంజాయి క్రయ, విక్రయాలకు పాల్పడుతున్నారు. కొందరి అక్రమ ధనార్జన అమాయకులైన యువత జీవితాలను నాశనం చేస్తోంది. మంగళవారం మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు పర్యావేక్షణలో సిఐ. ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై రాజ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి సమితి సింగారం గ్రామానికి చెందిన వనం. శివకుమార్, వెంకటపతి నగర్‌కు చెందిన కుంభం సురేష్‌లు గంజాయి విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు పథకం ప్రకారం దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 1కేజీ గంజాయిని సా ్వధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించామని. మరో నిందితుడిని అదుపులోకి తీసుకోవల్సి ఉందన్నారు. గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్ధాల క్రయవిక్రయాలకు ఎవరైనా పాల్పడిన, సహకరించిన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ. ముత్యం రమేష్ హెచ్చరించారు.

# రారండోయ్ పిల్లలారా.. రారండోయ్..

## - నేడు ఇల్లెందులో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఎస్‌సీఈఆర్‌టి హైదరాబాద్, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసే జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ సైన్స్ అండ్ మేథమెటిక్స్ అండ్ ఎన్విరాన్మెంట్ ఎగ్జిబిషన్ (సైన్స్ ఫెయిర్) గురువారం నుంచి ఇల్లెందులో ప్రారంభం కానుంది. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల పనులను జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ బుధవారం పరిశీలించారు. కరోనా కారణంగా రెండేళ్లు ఆన్‌లైన్‌లో జరిగిన సైన్స్ ఫెయిర్ ఈ సారి ప్రత్యక్షంగా జరగనుందని డీఈవో తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో ప్రధాన అంశంగా టెక్నాలజీ అండ్ టాయ్స్ ప్రకటించారు. ఉప అంశాలుగా అడ్వాన్స్‌మెంట ఇన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్, ట్రాన్స్‌పోర్టు అండ్ ఇన్నోవేషన్, ఎన్విరాన్మెంటల్‌కి సంబంధించినవి, హిస్టారికల్ డెవలప్‌మెంట్ విత్ కరెంట్ ఇన్నోవేషన్, మేథమేటిక్స్ ఫర్ హజ్ అనే అంశాలు ఉంటాయని తెలిపారు. ప్రతి ఎగ్జిబిషన్ పైన పేర్కొన ఉప అంశాలకు సంబంధించినదై ఉండాలని డీఈవో తెలిపారు. ప్రతి ఉప అంశంలో సీనియర్స్, జూనియర్స్ విభాగాలు ఉంటాయన్నారు. జూనియర్ విభాగంలో 6,7 తరగతుల విద్యార్థులకు, సీనియర్స్‌గా 8,9,10 తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు, ఎయిడెడ్, ఆశ్రమ, మోడల్, రెసిడెన్షియల్, మైనార్టీ, కేజీబీవీ పాఠశాలు ఈ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేందుకు అర్హులన్నారు. సుదూర ప్రాంలా నుంచి వచ్చే విద్యార్థుల కోసం ప్రత్యేక నివాసం, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఏడు ఉప అంశాలలో కనీసం ఐదు అంశాలపైన ఎగ్జిబిట్స్ ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థులను ఎగ్జిబిషన్ కోసం సంసిద్ధులను చేసుకోవాల్సిందిగా డీఈవో ఆదేశించారు. సైన్స్ ఫెయిర్‌లో గుణాత్మకమైన ప్రాజెక్టులు ప్రదర్శించాలని తెలిపారు. ప్రతపి ఏడాది మాదిరిగానే సైన్స్ ఫెయిర్‌లో భాగంగా నిర్వహించే సైంటిఫిక్ ఇన్నోవేషన్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశంపై ఉంటుందని, ఏ సందేహాలు ఉన్నా జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజును సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ ప్రకటించాలి



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.కిశోర్‌సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లెందులోని పెన్షనర్ల భవనంలో బుధవారం జరిగిన ఇల్లెందు మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ధనిక రాష్ట్రమని చెప్పుకునే రాష్ట్రంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన 3 డీఏలు ఇప్పటి వరకు ఇవ్వలేదని, వెంటనే 3 డీఏలు ప్రకటించాలని, పీఆర్‌సీ అనుబంధ జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అపరిష్కృతంగా ఉన్న అన్ని మేనేజ్మెంట్ల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిచో ప్రత్యక్ష ఆందోళన చేపడతపామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎ. రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా పి. జయరాజు, ఉపాధ్యక్షులు టి. శేషగిరిరావు, కె. అన్నపూర్ణ, కోశాధికారి కె. శేషగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభల ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు వి. వరలక్ష్మి వ్యవహరించారు.

# కామేపల్లి పీహెచ్‌సీలో ఇరువురు గర్భిణీలు సాధారణ ప్రసవం

## బిడ్డకు టీకాలు ఇచ్చి... తల్లులకు కేసీఆర్ కిట్టును అందజేసిన డాక్టర్లు, సిబ్బంది

*కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:*
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇరువురు గర్భిణీలకు సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్లు రచ్చ శ్రావణ్‌కుమార్, వేముల స్రవంతి బుధవారం తెలిపారు. మండల పరిధిలోని బర్లగూడెం, కొత్తలింగాలకు చెందిన ఇరువురు గర్భిణీ మహిళలకు పురిటి నొప్పులు రావడంతో స్థానిక ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వైద్యశాలకు తీసుకు రాగా సాధారణ ప్రసవం జరిగింది. బిడ్డలకు టీకాలు ఇచ్చి తల్లులకు కేసీఆర్ కిట్టును అందజేసిన్నట్లు ఈ సందర్భంగా వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాప్ నర్స్ పుష్పలత, ఎఎన్ఎంలు అరుణ, సునీత, ఆశా కార్యకర్తలు జయమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా గత కొంత కాలంగా పిహెచ్‌సిలో సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ విషయమై వైద్యులు, సిబ్బంది చూపుతున్న కృషి ,పట్టుదలను గర్భిణీ మహిళలు, వారి కుటుంబీకులు, మండల వాసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు ప్రశంసించారు. సర్కార్ దవాఖానలో సాధారణ ప్రసవాలు ముమ్మరంగా జరుగుతుండటం, సకాలంలో పుట్టిన బిడ్డలకు అవసరమైన టీకాలు ఇవ్వడం, తల్లులకు ప్రభుత్వ సూచన మేరకు కేసీఆర్ కిట్టును అందజేస్తుండటం మంచి ఫలితాలను ఇస్తుందని చెప్పడంలో ఎటువంటి అతిశక్తి లేదు. చారిత్రాత్మక కామేపల్లి పీహెచ్‌సీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు డాక్టర్లు, వైద్య సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తుడం పట్ల సర్వత హార్షం వ్యక్తం అవుతుంది.





# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు స్వీట్ షాప్ దగ్ధం



*పెనుబల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త*
మండల కేంద్రంలోని వియం. బంజర్ రింగ్ సెంటర్లో బుధవారం తెల్లవారుజామున ఓ స్వీట్ షాప్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై పూర్తి శాతం దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వి.యం. బంజర్ రింగ్ సెంటర్‌కు సమీపాన గల కోమలి స్వీట్ షాప్‌లో బుధవారం తెల్లవారుఝామున గం. 5.00ల ప్రాంతంలో షాప్ నుండి పొగలు వస్తుండటంతో గమనించిన స్థానికులు షాప్ యజమానికి సమాచారం ఇవ్వడంతో, విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించి, విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు. షాప్ తెరిచి చూడగా షాప్‌లో ఉన్న సుమారు రూ. 10 లక్షలు విలువచేసే ఫ్రిజ్‌లు, కూలర్లు, బేకరి సామాన్లు, స్వీట్ సామాన్లు, ఇతర సరుకులతో సహా పూర్తిగా కాలిపోయినట్లు స్వీట్ షాప్ యజమాని రంగారావు తెలిపారు. క్రిస్మస్ వేడుకలు రానున్న నేపథ్యంలో అన్ని రకాల సరుకులను తయారుచేస్తున్నామని, ఈ విధంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వడం బాధాకరంగా ఉందని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన విషయాన్ని విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు వివరించారు.

## నాటుసారా కేసులో బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరికి జైలు శిక్ష




*తిరుమలాయపాలెం,నవంబర్ 23, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని పీక్యాతండాకు చెందిన బానోతు సరోజ, ఎర్రనాగుల పద్మలు నాటుసారా విక్రయిస్తున్న వారిపై ఎక్సైజ్ అధికారులు దాడి చేయగా పట్టుబడ్డవారిని తహాశీల్దార్ డి పుల్లయ్య ఎదుట బైండోవర్ చేశారు. మళ్ళీ నాటుసారా కేసులో పట్టుబడి బైండోవర్ ఉల్లంఘన చేసినందుకుగాను ఎక్సైజ్ అదికారులు తహాశీల్దార్ డి పుల్లయ్య ఎదుట హాజరు పరచగా వారికి ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున జరిమానా విధించారు. జరిమానాను సకాలంలో చెల్లించని యెడల బానోతు సరోజకి (273) రోజులు జైలు శిక్ష విధించగా ఎర్రనాగుల పద్మకి (325) రోజుల సైలు శిక్ష విధించారు. రోజుల జైలు శిక్ష విధించగా ఎర్రనాగుల పద్మకి (325) రోజులు సైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అధికారులు ఆదేశానుసారం ఖమ్మం-2 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కి చెందిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ జయశ్రీ, ఇన్సిపెక్టర్ ప్రసాద్‌లు మాట్లాడుతూ.... తిరుమలాయపాలెం మండలంలోని సారా కేసులలో పట్టుబడిన అనేక మంది ముద్దాయిలు తహాశీల్దార్ ఎదుట బైండోవర్ అయి ఉన్నారు. కావున ఎవ్వరూ సారా కేసులో దొరికిన రూ. లక్ష జరిమానా గానీ సంవత్సరం జైలు శిక్షగానీ పడుతుందని తెలిపారు. అంతే కాకుండా అట్టి వారు ఎవరైనా కఠిన చర్యలు తీసకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, నరేస్ భద్రమ్మ పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో ఆజాదికా అమృత్ మహోత్సవం

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందులోని సింగరేణి ఉన్నత పాఠశాలలో బుధవారం ఆజాదికా అమృత్ మహోత్సవం 89వ వారంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి నిత్యం విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని, సర్వ వ్యాధులకు కారణం పరిశుభ్రత లేక పోవడమేనని, శ్యానిటేజర్ వాడటం ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీవీ నరసమ్మ, శ్రీనివాసరావు, పద్మావతి, సీతామహాలక్ష్మి, వీరభద్రం, వీరన్న, రాజగౌడ్ పాల్గొన్నారు.




# శ్రీశ్రీ కళావేదిక శతాధిక కవి సమ్మేళనం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ నేతృత్వంలో ఈ నెల 27వ తేదీన పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించబోయే జాతీయ శతాదిక కవి సమ్మేళనం ఆహ్వాన పత్రికను భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ .. అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, శ్రీశ్రీ కళావేదిక వారు నిరంతరం చేస్తున్న సాహితీ సేవలు అమోఘమని, భద్రాచలం ఏజెన్సీలో సాహితీ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు చిట్టే లలిత, బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాసరెడ్డి, చింతిరాల రవికుమార్, సరెళ్ళ నరేష్, లాయర్ తిరుమలరావు, మరిగంటి పద్మావతి, బంధం శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రేంజర్ శ్రీనివాసరావు హత్యను ఖండిస్తున్నాం -సీపీయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అటవీశాఖ చంద్రుగొండ మండలం రేంజర్ చలమల శ్రీనివాసరావును గొత్తికోయలు దాడి చేసి హత్యచేయడాన్ని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు ఖండించారు. పోడుభూముల సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ మార్గం సరైంది కాదని, ఇటువంటి హత్యల వలన సమస్య పక్కదోవ పడుతుందని అన్నారు. పోడుభూముల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పోడుభూముల సర్వేలు, గ్రామసభల సందర్భంగా చాలా సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. వాటిని ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పోడు భూములకు పట్టాలు వస్తాయని ఎదురుచూసిన గిరిజనులు మూడు తరాలుగా సాగులో ఉన్న గిరిజనేతరులు నిరాశకు గురవుతున్నారని, సమస్యను సామరస్యంగా పరిష్కరించటానికి ఫారెస్టు అధికారులు కూడా సహకరించాలని కోరారు. ఘర్షణలు జరగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి, వై.వెంకటరామారావు, డి.లక్ష్మి, యు.జ్యోతి, రమణ, నాగరాజు, భూపేందర్, కుంజా శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం డివిజనల్ రెవెన్యూ అధికారిణి (ఆర్డీవో)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రత్నకళ్యాణిని భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు



బలుసు సతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, సరెళ్ల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరి ఎడాది ప్రదీప్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఒంపోలు దేవకి, తుమ్మల రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్వో శ్రీనివాస్‌కు నివాళులు అర్పించిన టిఎన్‌జీవోస్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

టిఎన్‌జీవోస్ భద్రాచలం ప్రదాన కార్యదర్శి గగ్గురి బాలకృష్ణ, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్యామల శ్రీనివాసరావు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయం నందు మంగళవారం జరిగిన అటవిక దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్టు రేంజర్ ఆఫీసర్ సీ.హెచ్.శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు హిరణ్‌గాంధీ మాట్లాడుతూ.. ఎంతో నియమ నిబంధనలతో కలిగి నీతికి నిజాయితీకి మారుపేరున ఉద్యోగి రేంజర్ శ్రీనివాసరావు అని,



అతని మరణం డిపార్టుమెంట్‌కే కాక, యావత్ తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. ఇట్టి ఆటవీక దుశ్చర్యలకు పాల్పడిన వాళ్ళణి తక్షణమే కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ ఏ శారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరబాబు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాధిక్‌పాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు, గాంధీ, లింగమూర్తి భాస్కర్, బ్రహ్మారావు, పాపారావు, సీతారాములు, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, విజయకుమారి మణెమ్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షులుగా గోరంట్ల వెంకటేశ్వరరావు నియామకం

చర్ల, ప్రభాతవార్త :



నాయిబ్రాహ్మణ భద్రాద్రికొత్తగూడెం జిల్లా బహిరంగసభ బుధవారం కొత్తగూడెంలో జరిగింది. ఈ సభకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాయిబ్రాహ్మణులు కులవృత్తిని కూడా ఓ బహుళ జాతి సంస్థ వ్యాపార ధ్యేయంతో సెలూన్ సెంటర్‌లను ఏర్పాటు చేసేందుకు సంసిద్ధం అవుతుందని, దీనికి వ్యతిరేకంగా నాయిబ్రాహ్మణులందరూ కలిసి కట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆ సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా చర్లకు చెందిన గోరంట్ల వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర కమిటీ ఎంతో నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిందని నాయిబ్రాహ్మణుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# టిడిపి పినపాక నియోజకవర్గ ఇన్చార్జిగా మాధవిలత

బూర్గంపహాడ్ ప్రభావార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీకి చెందిన తాత మాధవిలతకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ పినపాక నియోజకవర్గం ఇన్చార్జిగా నియమిస్తూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాధవిలత మాట్లాడుతూ .. తెలుగుదేశం పార్టీ ఆది నాయకత్వం నా మీద నమ్మకాన్ని ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కి తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం నాయకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నేను పార్టీ కార్యకర్తలను నాయకులను అందరిని కలుపుకొని పినపాక నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ముఖ్యంగా మహిళలోకానికి అన్ని విధాలుగా నా శక్తి వంచన లేకుండా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తల ఆశీస్సులతో అందరికీ సమ న్యాయం చేస్తాను అని విలేకరుల సమావేశంలో తాతా మాధవిలత తెలిపారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

## -మహాసభల ఏర్పాట్లను పరిశీలించిన సీపీయం జిల్లా నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో ఈ నెల 26,27 తేదీలలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు యలమంచి రవికుమార్, కార్మికులకు పిలుపునిచ్చారు. మహాసభలు జరిగే ప్రాంతాన్ని, ఏర్పాట్లను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సమగ్ర శాసనం పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం అయ్యినప్పటికి ఆచరణలో అమలు చేయడం



లేదని వారు విమర్శించారు. గ్రామీణ పేదల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు జీవోను పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. దుమ్ముగూడెంలో జరిగే మూడవ మహాసభలో కూలీ, భూమి ఇండ్ల స్థలాలు, ఉపాది తదితర అంశాలపై తీర్మాణాలు చేయనున్నట్లు వారు తెలిపారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఎక్కడైనా సాంకేతిక కారణాలతో సర్వే ఆగిపోతే వెంటనే సర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య , దుమ్ముగూడెం సర్పంచ్ మడి రాజేష్, బర్రి నర్సింహారావు, బైరెడ్డి సతీష్, వేముల వెంకటేశ్వరరరావు, ఎస్కే హుస్సేన్అహ్మద్, కారేపల్లి త్రినాధులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీని కాపాడుకుందాం

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు23 ప్రభాతవార్త :* యూనివర్శిటీని కాపాడుకుందాం - న్యాక్ ఎ++ సాధించుకుందారం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బోధనేతర సంఘాల అసమ్మతి సమ్మె నేపథ్యంలో విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఉద్యోగులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఒక కుటుంబంలా పనిచేసి సమస్యలను పరిష్కరించుకుందామని, తాను వైస్‌ఛాన్సలర్ కాకముందు నుంచి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు నిబంధన మేరకు చేపట్టినట్లు తెలిపారు. న్యాయపరమైన, నిబంధనలకు అనుగుణంగా ఉన్న పెండింగ్ పనులు చేయడానికి సిద్ధం అన్నారు. అడ్మినిస్ట్రేషన్‌పై ఒత్తిడి వద్దన్నారు. రాబోవు న్యాక్ గుర్తింపులో



భాగంగా అవగాహన ఒప్పందాలపై శ్రద్ధ పెట్టి ప్రతిష్టాత్మక సంస్థలతో కలుస్తున్నట్లు తెలిపారు. విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులను బలవంతంగా వారి పని అడ్డుకోవడం, ఆఫీస్‌లు బంద్ చేయడం సరికాదన్నారు. అడ్మినిస్ట్రేషన్ నిజాయితీగా పనిచేస్తున్నదని, ప్రమోషన్‌లు, ట్రాన్స్‌ఫర్‌లు, అదనపు పనివేతనం, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ల నియా మకం, లైబ్రరీ అసిస్టెంట్ 2 నియామకాలు, సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి పనిలోకి తీసుకోవడం మొదలైన నిబంధనల మేరకు సాంకేతిక పరమైన అడ్డంకుల తొలగింపు మేరకు పూర్తి చేయడానికి అడ్మినిస్ట్రేషన్ సానుకూలంగా ఉందన్నారు. యూనివర్శిటీ అభివృద్ధికినిరంతరం శ్రమించాలన్నారు. సాధించిన న్యాక్ ఏగ్రేడ్‌ను కాపాడుకుందాం అన్నారు. చివరి పనిరోజు వరకు విశ్వవిద్యాలయ అభివృద్ధికి శ్రమిస్తున్నామన్నారు. మెరుగైన న్యాక్ గ్రేడింగ్‌కు అందరం పనిచేద్దాం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జీతాల కటకట నుంచి బయటపడి పీఆర్‌సీ బకాయిలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని, అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తుందని, బోధనేతర సిబ్బంది తమవంతు కృషి చేయాలని ఉద్బోధించారు. ప్రస్తుత సమయంలో న్యాక్ మన అత్యవసర ప్రాధాన్యత అని అన్నారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్విరాజ్ సమయోజకులుగా వ్యవహరించారు.

## కేయూ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్‌తో అవగాహన ఒప్పందం

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు23 ప్రభాతవార్త :* కేయూ వివిధ ప్రతిష్టాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటుందని. దీనిలో భాగంగా మంగళవారం రాత్రి హైదరాబాద్, బాలానగర్‌లోని భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజ్ ఎంఎస్ఎంఈ, టూల్‌రూమ్ సెంట్రల్ ఇన్‌స్టిటూనయట్ ఆఫ్ టూల్ డిజైన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందం ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులు ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, మెకానికల్ విభాగ విద్యార్థులు వారి ప్రయోగశాలలు, వర్క్‌షాప్‌లు, గ్రంథాలయాలు ఉపయోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. యూనివర్శిటీ ఇండస్ట్రీ లింకేజీ ఇది చాలా ఉపయోగపడుతుంది. ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందే విధంగా వనరుల మార్పిడి జరుగుతుంది. విద్యార్థుల తోపాటు అధ్యాపకులు ఈ అవకాశం నిబంధనల మేరకు ఫేజులతో ఉపయోగించు కోవచ్చు. ఇండస్ట్రీలో వస్తున్న సాంకేతిక మార్పులు, ప్రపంచ సంస్థలో వస్తున్న నూతన



టూల్స్‌ను రివర్స్ ఇంజనీరింగ్ ప్రక్రియ ద్వారా దేశీయంగా తక్కువధరకు, నాణ్యత కోల్పోకుండా ఇక్కడే తయారు చేసుకోవచ్చు. ఈ నెట్‌వర్కింగ్‌తో విశ్వవిద్యాలయ విద్యార్థులు అధ్యాపకులతోపాటు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్- ఎంఎస్ఎంఈ కి కూడా ఉపయోగపడుతుందని వీసీ ఆచార్య టి.రమేష్ తెలిపారు. దీనికి సంబంధించిన అవగాహన ఒప్పంద పత్రాలను రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ -ఎంఎస్ఎంఈ ప్రిన్సిపాల్ డైరెక్టర్ జి.బ్రహ్మేశ్వరయ్య మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగాల డీన్ ఆచార్య టి.శ్రీనివాసులుతోపాటు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఎంఎస్ఎంఈ డిప్యూటీ డైరెక్టర్ సుగ్యాన్ రంజన్ దల్లై, డాక్టర్ ఉదయభాస్కర్‌రెడినడ, ఎస్.రామకృష్ణతోపాటు ఇంజనీరింగ్ విభాగాల డీన్ ఆచార్య టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వర్షాలు పడే ప్రమాదం పొంచి ఉంది

*దంతాలపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:* గత రెండు రోజుల నుండి వాతావరణం చల్లగా ఉండి మబ్బులు కమ్ముకొస్తున్నాయని వర్షాలు పడే ప్రమాదమున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాను, అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బంది పడే అవకాశముందని, వెంటనే ప్రభుత్వాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు నష్టం చేకూరకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సందెల్ల శ్రీనివాస్, తాడ పూర్ణచందర్ రెడ్డి, దాసరి మురళి, సాయికుమార్, పాల్గొన్నారు.



## నిబద్ధతతో విధులు నిర్వహించాలి

*మరిపెడ, నవంబర్ 23, ప్రభాతవార్త:* అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు విధులను అంకిత భావంతో నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రాజెక్టు సిడిపివో శిరీష అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాలులో ప్రాజెక్టు పరిధిలోని మరిపెడ, నర్సింహులపేట, చిన్నగూడూరు, దంతాలపల్లి మండలాలలోని అంగన్వాడీ టీచర్లకు పోషన్ ట్రాకర్ యాప్‌పై ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పోషకాహారాలన్నింటినీ గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు పంపిణీ చేసే సమతుల్య ఆహారాన్ని చరవాణిలో నమోదు చేయాలన్నారు. టీచర్లు, సిబ్బందులు విధుల పట్ల



నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మ, కె. విజయ, విజయ, వై. విజయ, సుధ, ఐసిడిఎస్ సిబ్బంది నవీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మానవ వనరులు అవసరం




*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు23 ప్రభాతవార్త :* మానవ వనరుల వినియోగంతోనే సుస్థిర ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చునని యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రపంచ జనాభా 800కోట్లకు చేరిన సందర్భంగా యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ మొదటిసంవత్సరం విద్యార్థులు నిర్వహించిన చర్చ కార్యనరకమంలో పాల్గొన్న ప్రొ.ఐలయ్య మాట్లాడుతూ సమ్మిళిత వృద్ధి సుస్థిర ఆర్థికాభివృద్ధి జనాభా పరిమాణం నాణ్యతపై ఆధారపడి ఉంటుంది కాబట్టి మానవ వనరులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకునే ప్రణాళికలను ప్రభుత్వాలు సిద్ధం చేసినప్పుడే జనాభా ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. గత రెండు దశాబ్దాలలో ప్రపంచ జనాభా 200కోట్లకు భారతదేశ జనాభా 45కోట్లకు పైగా పెరగడం వలన పర్యావరణం నిరుద్యోగం, పేదరికం ఆహారకొరత, మురికివాడలు, ధరల పెరుగుదల లాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ శేషు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

## 25నుంచి కేయూ పీహెచ్‌డీ ఎంట్రెన్స్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు23 ప్రభాతవార్త :* కాకతీయ యూనివర్శిటీ నిర్వహిస్తున్న పీహెచ్‌డీ ఎంట్రెన్స్ పరీక్షలను నవంబర్ 25, 26,27తేదీలలో నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలకు 28సబ్జెక్టులలో 3800మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ పరీక్షలను దూరవిద్యకేంద్రంలో ఉదయం 11గంటల నుంచి 12.30గంటలకు మధ్యాహ్నం 3గంటల నుంచి 4.30గంటల వరకు నిర్వహిస్తామని ప్రవేశాల సంచాలకులు ఆచార్య వాసుదేవరెడినడ తెలిపారు.

## ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రావు మృతి తీరనిలోటు



*కొత్తగూడ నవంబర్ 23 ప్రభాతవార్త* గుత్తి కోయల దాడిలో మృతి చెందిన ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రావుకు కొత్తగూడ అటవి శాఖ అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి మౌనం పాటించి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాస్‌రావు మృతి అటవి శాఖకు తీరనిలోటని అన్నారు. ప్రభుత్వం పోలీసులకు ఇచ్చినట్లు ఉపాకులు మాకు ఇవ్వాలని లేకుంటే విధులు నిర్వహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్‌ఓలు, ఎఫ్ఎస్‌ఓలు, ఎఫ్‌బీఓలు పాల్గొన్నారు.

## రైతుసంఘం మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

*పాలకుర్తి, నవంబరు23 ప్రభాతవార్త :* ఈనెల 27,28,29తేదీల్లో నల్గొండ జిల్లాకేంద్రంలో జరిగే రైతుసంఘం రాష్ట్ర రెండవ మహాసభల వాల్‌పోస్టర్‌ను బుధవారం గూడూరులో ఆవిష్కరించారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు సోమయ్య, సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల ఫలితంగా రైతుల ఆదాయం తగ్గుతుందని అన్నారు. ఉపకరణాల ధరలు విపరీతంగా పెరుగుతున్న స్థితిలో కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలు పెంచకపోవడం వల్ల రైతులు రుణగ్రస్తులు అవుతున్నారన్నారు. కనీస మద్ద తు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించకపోవడం వల్ల రైతులు నష్టపో తున్నారన్నారు. మహాసభలకు రైతులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు,రాజయ్య, సంపత్, సమ్మయ్య, సారయ్య, సతీష్, కొమురయ్య పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*మరిపెడ, నవంబర్ 23, ప్రభాతవార్త:* అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్. ప్రేమలత బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 18 సం॥ల నుండి 30 సం॥ల లోపు వయస్సు ఉన్నవారు అన్ని కోర్సులు అర్హులైన్నారు. ప్రదయ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత శిక్షణతో పాటు, హాస్టల్ సౌకర్యం కలదన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26న ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 3 గం॥ల వరకు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని కోరారు.




# సమర్ధవంతమైన అధికారిని కోల్పోయాం

- ఎఫ్ఆర్వోకు నివాళులర్పించిన కలెక్టర్

కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త: సమర్ధవంతమైన అధికారిని కోల్పోయామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. అడవుల సంరక్షణలో భాగంగా విధి నిర్వహణలో మంగళవారం గొత్తికోయ చేతిలో హత్యగావించబడిన ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు భౌతిక కాయానికి బుధవారం ఆయన స్వగ్రామంలో నివాళులర్పించారు. బుధవారం ఖమ్మం జిల్లా రఘునాథపల్లి మండలం ఈర్లపుడి గ్రామంలోని స్వగృహంలో ఆయనర పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు విధుల నిర్వహణలో ఎంతో అంకితభావం కలిగిన వ్యక్తి అని, ఆయన సేవలను అటవీశాఖకు ఎంతో ఉపయోగపడ్డాయని, అతని మరణం అటవీశాఖకు తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## ఘనంగా ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

చండ్రుగొండ, నవంబర్ 23 - ప్రభాతవార్త:



తెలంగాణ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో నిర్వహించారు. బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. చిన్నారులకు కేక్, స్వీట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇనుముల పిచ్చయ్య యాదవ్, కుక్కముడి చంటి, చాపలమడుగు నవీన్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## రేంజర్‌ది ప్రభుత్వ హత్య : కోరంపల్లి

ములకలపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త :



ఫారెస్ట్ రేంజర్ చలమల శ్రీనివాసరావుది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యగా అశ్వారావుపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరంపల్లి చెన్నారావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పోడు సమస్యను పరిష్కరిస్తామని చెప్పి నేటికీ పరిష్కరించక పోవడంతో రేంజర్ హత్య చోటుచేసుకుందని ఆరోపించారు. ప్రభుత్వంపై హత్య కేసునమోదు చేయాలని, సీఎం కేసీఆర్ ఈ హత్యకు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారులు, ప్రజల మధ్య ప్రభుత్వం ద్వేషాన్ని పెంచుతుందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది పరాకాష్ట అని అభివర్ణించారు. ఎన్నో మార్లు అసెంబ్లీలో పోడు సమస్య పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన కేసీఆర్ ఆ సమస్యను పరిష్కరించకపోవడం వల్లే జిల్లాలో ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు హత్యకు దారితీసిందన్నారు. రేంజర్ హత్య పట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.

## చివరిగింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త: రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. మండలంలోని పెనగడప గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పెనగడప గ్రామ పరిధిలో 40 ఎకరాల మేర రైతులు 1001 రకం వరి ధాన్యాన్ని పండించారని, దీన్ని అధికారులు కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తున్నారని, ప్రభుత్వం, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గారావు వెంకన్న, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వీరస్వామి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, సుధాకర్‌లు పాల్గొన్నారు.



## ఐటీసీ ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ, అవకాశాలు

ములకలపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త : ఐటీసీ ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా మార్గదర్శకుడు ఎల్.చందాలాల్ బుధవారం తెలిపారు. బ్యూటీషియన్, ఎలక్ట్రికల్, టూవీలర్, ఫోర్ వీలర్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడుతుందని, అదేవిధంగా శిక్షణా కాలంలో ఉచిత భోజనం, హాస్టల్ వసతితో పాటు స్టడీ మెటీరియల్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9866445473ని సంప్రదించాలని, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ కోర్సులను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చుకోవాలన్నారు.

## ఎఫ్ఆర్వో మృతికి నివాళులర్పించిన టీఎన్‌జీవోస్ నాయకులు

కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త: చండ్రుగొండ ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు మృతికి టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు, జేఏసీ నాయకులు సంగం వెంకటపుల్లయ్య, భగవాన్‌రెడ్డి, రంగాప్రసాద్, వనమా శ్రీనివాస్, మహ్మద్‌పాషాలు నివాళులర్పించారు. జిల్లాలో గొత్తికోయల దాడిలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గొత్తికోయలు అర్థంలేని ఆవేశంతో ఆయనపై దాడికి దిగి తీవ్రంగా గాయపర్చారని, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారన్నారు. వృత్తి ధర్మం పాటిస్తూ నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్న ఒక అధికారిపై గొత్తికోయలు దాడి చేయడం శోచనీయమని అన్నారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో జిల్లా కార్యవర్గం, అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు జానిమియా, సోమయ్య, రవి, విజయ లక్ష్మీ, నాగమణి, నరసింహారావు, రవికుమార్, హరీస్, జానీ పాల్గొన్నారు.

## కార్తీకమాసం చివరిరోజు అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

పాల్వంచ, నవంబర్ 23 - ప్రభాతవార్త:



కార్తీకమాసం చివరి రోజు, కార్తీక అమావాస్య సందర్భంగా బుధవారం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వందలాది అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు అవగాహన సదస్సు

సుజాతనగర్, నవంబర్ 23 - ప్రభాతవార్త:




మన గ్రోమోర్ సెంటర్ కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సర్వారం గ్రామంలో మిర్చి రైతులకు రిటైర్డ్ డీడీఏ శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు వారు వివరించారు. ముడత కింద ముడత నివారణకు మైత్రి పురుగుమందు రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి, ఇంపేల్ అప్ బలం మందుతో కలిపి పిచికారి ఈ వైరస్ నివారణకు పలు రకాల సమగ్ర సస్యరక్షణ చర్యలు సిఫార్సు చేస్తారన్నారు. మిర్చి రైతుల సమస్యలకు కోరమాండల్ మన గ్రోమోర్ సిబ్బంది, శాస్త్రవేత్త కలిసి కట్టుగా పనిచేసి మిర్చి రైతుల పంట సమస్యలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కోరమాండల్ కంపెనీ ప్రతినిధి రఘురాం దేవరకొండ, ఏరియా మేనేజర్ కృష్ణయ్య, కంపెనీ ప్రతినిధులు అరుణ్ లెస్లీ జార్జ్, నికుంజ సాహు, శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ వెంకట శ్రీకాంత్, ఏఎంఎం బాలకిషన్‌లు పాల్గొన్నారు.

## వాలీబాల్ అకాడమీలో అడ్మిషన్ల కోసం ఆహ్వానం

కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 23 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అకాడమీ మెయిన్ స్టేడియం గ్రౌండ్ మహబూబ్‌నగర్‌లో 14 నుంచి 18 సంవత్సరాల మధ్య ఉన్న తెలంగాణ రాష్ట్ర స్థానిక బాల బాలికలకు వాలీబాల్ అకాడమిలో ప్రవేశాలకై రాష్ట్రస్థాయిలో క్రీడాకారుల శారీరక, క్రీడా నైపుణ్యాన్ని పరీక్షించి ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి తెలిపారు. ఆసక్తి ఉన్న అన్ని పత్రాలతో డిసెంబర్ 1వ తేదిన జిల్లా యువజన క్రీడల కార్యాలయం మహబూబ్‌నగర్‌లో హాజరుకావాలని, ఇతర వివరాలకు 7780582604 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఎఫ్ఆర్వో హత్య ఖచ్చితంగా ప్రభుత్వ హత్య: ఎడవల్లి

కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త: చండ్రుగొండ మండల ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు హత్య ఖచ్చితంగా ప్రభుత్వ హత్యేనని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్‌లోని రైటర్‌బస్తీలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. ఎఫ్ఆర్వో మృతికి సంతాపం తెలిపారు. కేసీఆర్ చెప్పిన విధంగా పోడు భూములు సమన్వయం చేయకపోవడం ప్రథమ కారణమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పుడుడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, శ్రీనివాసరావు చనిపోవడానికి ముఖ్య కారణం ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, గిన్నారపు నాగేందర్, జేరిన, కొలిపాక సత్యనారాయణ, సైమన్, శగ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్, బట్టు గణేష్, మూడ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దీవెనలతో ముందుకు పోతా

## - రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



కొత్తగూడెం మున్సిపాలిటీ, నవంబర్ 23 - ప్రభాతవార్త: ప్రజల దీవెనలతో ముందుకు పోతానని, కుట్రలు, కుతంత్రాలకు భయపడే వాడిని కానని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11,5,29,30,1 వార్డుల్లో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, కోలాపురి ధర్మ రాజు, రుక్మాందర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, పల్లపు లక్ష్మణ్, భూక్యా శ్రీను, తంగెళ్ల లక్ష్మణ్, విజయ్, తలుగు అనీల్, నేరెళ్ల సమైక్య, కో ఆప్షన్ సభ్యులు కనుకుంట్ల పార్వతి, దుంపల అనురాధ, ఎండీ యాకూబ్ పాల్గొన్నారు.




## ఎఫ్ఆర్‌వో మృతికి సంతాపం

మంచుపల్లి, నవంబర్ 23 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలం ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు పోడు భూముల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో గొత్తికోయల చేతిలో హతమై అసువులు బాసిన శ్రీనివాసరావు మృతికి ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు సంతాపం తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి నివాళులర్పించారు. ఆయన ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు.

## ఎఫ్ఆర్‌వో మృతికి నల్లబ్యాడ్జీలో నిరసన

జూలూరుపాడు, నవంబర్ 23 - ప్రభాతవార్త:



ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరావు మృతికి జూలూరుపాడు ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు. నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. నివాళులర్పించిన వారిలో ఎంపీడీవో తాళ్లూరి రవి, ఈవో పీఆర్‌డీ రామారావు, పంచాయితీ కార్యదర్శి అనంతకుమార్, ఏపీవో రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

### - 200 మొక్కలు నాటిన డైరెక్టర్ బలరాం



కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త: ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని డైరెక్టర్ (పీపీ, ఫైనాన్స్) బలరాం అన్నారు. బుధవారం కొత్తగూడెం సివిల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో అదే ఫిల్టర్‌బెడ్ వద్ద హరితహారం కార్యక్రమం నిర్వహించారు. 200 మొక్కలు నాటారు. అనంతరం గతంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఇప్పటి వరకు సంస్థ వ్యాప్తంగా 15,269 మొక్కలు నాటినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎం సివిల్ రమేష్‌బాబు, డీజీఎం సివిల్ రాజశేఖర్, ఎస్ఈ సివిల్ రవికుమార్, జేటీవో కరుణాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ కొత్త యూనిట్ ప్రారంభం

మంచుపల్లి, నవంబర్ 23 - ప్రభాతవార్త:




మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కొత్తగూడెంలో ఎన్ఎస్ఎస్ కొత్త యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు యూనిట్ పీవో మంకాల నరేందర్ ఆధ్వర్యంలో ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్‌లో జాయిన్ అయిన విద్యార్థిని, విద్యార్థులు చేయాల్సిన ప్రోగ్రాంల గురించి సంపూర్ణంగా డిప్యూటీ లైజన్ ఆఫీసర్ గీత, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్‌బాబు విపులంగా వివరించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోడీ ఏకే శ్రీకాంత్, రవీనా, శాహెజమ, ఫాతిమాలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా ఏలూరి రాజేష్



కొత్తగూడెం టౌన్, నవంబర్ 23 - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా ఏలూరి రాజేష్‌కుమార్ నియమిస్తూ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, స్టేట్ కో ఆర్డినేటర్ నవీన్ పెట్టెం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరి రాజేష్‌కుమార్ మాట్లాడుతూ... నా కష్టానికి లభించిన ఫలితమే నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా చేసిందని, కాంగ్రెస్ పార్టీ కోసం నేను అహర్నిశలు కష్టపడి పనిచేసినా నా కష్టాన్ని గుర్తించి నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన స్టేట్ సోషల్ మీడియా చైర్మన్ సతీష్, నవీన్ పెట్టెంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

### - వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్లు పంపిణీ

కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త:



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ వద్ద జ్యోతి వృద్ధాశ్రమంలో వృద్ధులచే కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీఎస్పీ శ్రేణులు ఆయనను ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో బహుజన రాజ్యం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, శనిగరపు నిరంజన్‌కుమార్, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

పాల్వంచ, నవంబర్ 23 - ప్రభాతవార్త: బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు., మహిళా నాయకులు కేక్ కట్ చేశారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మాట్లాడుతూ... తొమ్మిది సంవత్సరాలు గురుకుల కార్యదర్శిగా ఉన్నత పదవిలో కొనసాగి లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మల్లికా, లలిత, కుమారి, మర్దమ్మ పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కార్పోరేట్ నాయకులు

కొత్తగూడెం, నవంబర్ 23 - ప్రభాతవార్త: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్యలు పాల్గొన్నారు. అన్ని ఏరియాల నుంచి ఉపాధ్యక్షులు, సెంట్రల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. కార్పోరేట్ ఏరియాల నుంచి ముప్పాని సోమిరెడ్డి, ఎండీ రజాక్‌తో పాటు కూసన వీరభద్రం, కాపు కృష్ణ, గోపు కుమారస్వామి, గుండా రాయలింగు, మురాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, జల్లి కిరణ్ పాల్గొన్నారు. రాబోవు రోజుల్లో యూనియన్ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి, నాయకులు, కార్యకర్తలు, యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని, పలు సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు.




## మార్షల్ ఆర్ట్స్‌లో శ్రీచైతన్య విద్యార్థికి ప్రథమ బహుమతి



పాల్వంచ, నవంబర్ 23 - ప్రభాతవార్త: పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన శ్రీచైతన్య స్కూల్‌కి చెందిన కార్తీక్ వరుణ్ అనే విద్యార్థి రెండవ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో కటా విభాగంలో ప్రథమస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం నాడు అభినందించారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్‌లు పాల్గొన్నారు.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు



బూర్గంపహాడ్ ప్రభావార్త:

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐపిఎస్ రిటైర్డ్ 55వ జన్మదిన వేడుకల సందర్భంగా బూర్గంపహాడ్ ప్రైమరీ స్కూల్‌లో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు బాలబాలికలకు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీ పరీక్షలు నిర్వహించి పిల్లల మధ్య భేదాభిప్రాయాలు లేకుండా పోటీ పరీక్షలో పాల్గొన్న పిల్లలందరికీ రాత పుస్తకాలు, పెన్నులు బహుమతులుగా అందించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కేవీ.రమణ మాట్లాడుతూ.. నేటికి ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతున్నదని ఎద్దేవా చేశారు. 2005 విద్య హక్కు చట్టం ప్రకారం పిల్లల విద్యాభ్యాసనకొరకై ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఏకరూప దుస్తులు, పుస్తకాలు, బోధన అభ్యాసన పరికరాలు తదితర సౌకర్యాలు లేకుండానే విద్య వ్యవస్థను నామమాత్రంగా నడిపించడం పేద కుటుంబాల పిల్లల విద్యా వ్యవస్థపై పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు నేటికి వెనుకబడి ఉన్నాయని గుర్తుచేశారు. కార్పొరేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల మధ్య విద్యాబోధన మౌలిక సదుపాయాల కల్పన తేడాను గుర్తు చేస్తూ ఇటువంటి హెచ్చు తగ్గులు పోవాలి అంటే బహుజన రాజ్య స్థాపనలో మాత్రమే సాధ్యమవుతుందని, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థను కార్పొరేట్ స్థాయి, ఇంటర్నేషనల్ విద్యావ్యవస్థ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన, మౌలిక వసతుల కల్పన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. 2005 విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు విద్యాభ్యాసన బోధన పరికరాలు పిల్లల నిష్పత్తిని అనుసరించి ఉపాధ్యాయుల నియామకం జరిపి విద్యావ్యవస్థను పటిష్ట పరచాలని తెలంగాణ ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జాన్సన్, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త నారపోగు శ్రీనివాసరావు, జిల్లా ఇన్చార్జి ఇర్పా కామరాజు, జిల్లా కార్యదర్శి కెవి.రమణ, జిల్లా మహిళ కన్వీనర్ పలక ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఇసంపల్లి నరసింహారావు, జిల్లా ట్రెజరర్ గాడిద దామోదర్, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు సోడే వీరస్వామి, ఇసిసభ్యులు కేసుపాక కృష్ణ, నల్లి అరుణ, ఇల్లందుల శేషావతారం, కంచర్ల సింహాద్రి, బండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల శ్రేయస్సే టీబీజీకేఎస్ లక్ష్యం

## మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:

సింగరేణి కార్మికుల శ్రేయస్సే టీబీజీకేఎస్ లక్ష్యమని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తమ యూనియన్ కృషి ఫలితంగానే సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పదోన్నతులు లభించాయన్నారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా టీబీజీకేఎస్ గెలిచిన తరువాత గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవతో అనేక కార్మిక హక్కులను సాధించడం జరిగిందన్నారు. అన్ని రకాలుగా కార్మికులకు అండగా ఉంటూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యేలా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అబ్దుల్ రావూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ,




బానోతు కృష్ణ, వర్మ, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన డిఎల్‌పీవో పవన్‌కుమార్

## -క్రీడామైదానాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల గ్రామపంచాయతీ జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను డిఎల్‌పీవో పవన్‌కుమార్ బుధవారం పరిశీలించారు. పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మితో కలిసి సీతానగరం గ్రామంలో ఉన్న క్రీడామైదానాన్ని పరిశీలించారు. ఇటీవల క్రీడామైదానం స్థలంపై పలు వివాదాలు నెలకొన్న నేపథ్యంలో డిఎల్‌పీవో అట్టి స్థలాన్ని పరిశీలించారు. క్రీడామైదానాన్ని ఎవరైనా ఆక్రమిస్తే చట్టరీత్య చర్యలుచేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ క్రీడామైదానంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తొలగిస్తామని, సీతానగరంలో క్రీడామైదానానికి కేటాయించిన స్థలం ప్రభుత్వ భూమిగా ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చట్ట ధిక్కారణ నోటీసుల్లో విచారణకు హాజరు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:



మణుగూరు మున్సిపాలిటీ అధికార ఘనం మొత్తం చట్ట ధిక్కారణ నోటీసులకు వివరణ ఇచ్చేందుకు రాష్ట్ర సమాచార కార్యాలయానికి క్యూ కట్టారు. వివిధ విభాగాల్లో సమాచార చట్టం 2005ను అనుసరించి సమాధానం సకాలంలో ఇవ్వలేకపోయిన మణుగూరు మున్సిపాలిటీ అధికారులు బుధవారం సమాచారం కమిషనర్ ఎదుట హాజరయ్యారు. 25 నోటీసులకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ మొదలు ప్రధాన సిబ్బంది మొత్తం ఇందులో బాధ్యులుగా గుర్తించిన సమాచార కమిషనర్ కార్యాలయం అందుకు అనుగుణంగా అందరికి నోటీసులు జారీ చేసింది. ఇంటి యాజమాన్యపు హక్కుల మార్పిడి, ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు, యంత్రాల కొనుగోళ్లు, అభివృద్ధి పనులకు వినియోగించిన నిధుల సమాచారం, డీజిల్ బిల్లుల చెల్లింపులతోపాటు పలు అంశాలపై సమాచారం కోరిన పౌరులకు సకాలంలో అధికారులు సమాచారం ఇవ్వడంలో విఫలం అయ్యారు. దీంతో రాష్ట్ర సమాచార కార్యాలయంలో జరిగిన విచారణకు హాజరైనారు. ఇందుకు సంబంధించి కమిషనర్ నుంచి ఎటువంటి ఆదేశాలు వెలువడుతాయో ఇంకా తెలియరాలేదు.

# క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహార సామాగ్రి పంపిణీ

భద్రాచలం, ప్రభాతవార్త :

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం మరియు అదనపు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి సహకారంతో బుధవారం క్షయవ్యాధితో బాధపడుతున్న 75 మందికి పౌష్టికాహార సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య ప్రారంభించగా ... డాక్టర్ ఏ.మోహన్‌రావు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ .. ఈ మండలాలలో క్షయ వ్యాధి నిర్మూలనకు పూర్తి సహకారం అందిస్తామని తెలుపుతూ స్వచ్ఛంద సేవా సంస్థలను అభినందించారు. అనంతరం ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. ఈ కార్యక్రమాన్ని ఐఆర్‌సీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ సూచన మేరకు ప్రారంభించామని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పౌష్టికాహారంతోను 6 నెలల పాటు తీసుకోవాలని, అప్పుడే వ్యాధి పూర్తిగా నివారణ జరుగునని తెలుపుతూ, ఈ కార్యక్రమాన్ని మరో 6 నెలల పాటు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.జీ.శ్రీనివాస్ టీ.బీ కంట్రోల్ ఆఫీసర్, వై.సూర్యనారాయణ, జీ.రాజారెడ్డి, బోగాల శ్రీనివాసరెడ్డి, పీ.దేశప్ప, టి.సిద్దులు, జే.సోమయ్య జిల్లా టీ.బీ కో.ఆర్డినేటర్, రవి పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఓ మృతికి పినపాక ప్రెస్ క్లబ్ సంతాపం

పినపాక ప్రభాతవార్త:



చంద్రు గొండ మండలం అటవీశాఖలో ఎఫ్ఆర్ఓగా విధులు నిర్వహి స్తున్న శ్రీనివాస రావును మంగళవారం వలస గొత్తికోయలు దాడి చేసి అమానుషంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తోట గంగాధర్, బృహస్పతి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు గంగాధర్, బృహస్పతి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో భాగంగా విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావును అత్యంత పాశవికంగా దాడి చేసి హత్య చేయడం ప్రభుత్వ అధికారులను భయభ్రాంతులకు గురిచేయడమే అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వ తగిన చర్యలు తీసుకుని హత్య చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, ట్రెజరర్ గంగాదర్ రెడ్డి, క్లబ్ సభ్యులు సత్రపల్లి సారయ్య, బొల్లే నరేష్, విజయ్, సోలం వినయ్, బొగ్గం రమేష్, అత్తె లక్ష్మణ్, లవకుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి

**-గెలుపు, ఓటములు సహజం**
**-వాలీబాల్ ఫైనాన్స్‌లో మామిడిగూడెం విన్నర్స్ ..**
**-రన్నర్స్‌గా చీమలపాడు జట్టు**
**-విజేతలకు బహుతమతులు అందజేసిన ఓఎస్‌డీ సాయిమనోహర్**



చర్ల ప్రభాతవార్త : యువత క్రీడా నైపుణ్యాన్ని కలిగి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఆదేవిధంగా ఎటువంటి వివాదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి నడుచుకోవాలని ఓఎస్‌డీ సాయిమనోహర్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గత మూడు రోజులుగా జరిగిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు బుధవారం ముగిసాయి. ఫైనల్ మ్యాచ్ మామిడిగూడెం, చీమలపాడు జట్లు మధ్య హోరాహోరీగా సాగింది. ఈ మ్యాచ్‌లో విజేతగా మామిడిగూడెం జట్టు విజేతగా నిలవగా రన్నర్‌గా చీమలపాడు జట్టు నిలిచింది. బెస్ట్ ఆఫ్ త్రిలో తొలిమ్యాచ్‌ను చీమలపాడు జట్టు గెలువగా, రెండవ మ్యాచ్ మామిడిగూడెం జట్టు గెలిచింది. విజేతలు ఎవరో తేలే ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్సాహ భరితంగా సాగింది. ఫ్లడ్‌లైట్ల వెలుగుల మధ్య సాగిన హోరా హోరీ పోరును క్రీడాకారులు క్రీడాభిమానులు ఉత్సాహంగా తిలకించారు. వాలీబాల్ టోర్నీ విజేతలకు బహుమతులను అందించేందుకు ప్రత్యేక అతిధిగా విచ్చేసిన ఓఎస్‌డీ సాయిరమణ ఆద్యంతం మ్యాచ్‌ను తిలకించారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు అందించారు. గత మూడు రోజుల పాటు జరిగిన ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో 60 టీముల వరకు పాల్గొన్నాయి. క్రీడల్లో పాల్గొన్న వారికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ నిర్వహించిన ఈ క్రీడల పట్ల ఆదివాసీ యువత క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



## ఆర్‌డీఓను మర్యాద పూర్వకంగా కలసిన దోసపాటి

అశ్వాపురం,నవంబర్23,ప్రభాతవార్త. భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్.రత్నాకళ్యాణిని బుధవారం దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,శ్రీ శివకామేశ్వరి ట్రేడర్స్ అధినేత దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి,శుభాకాంక్షలు తెలిపి,మెమొంటో అందజేశారు.

# రేంజర్ హత్యకి సంతాపకంగా మండల బంద్



చంద్రుగొండ, నవంబర్ 23 - ప్రభాతవార్త: ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు హత్యను సభ్య సమాజం ముక్త కంఠంతో ఖండించాలని మున్నూరుకాపు మండల కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం మండల మున్నూరుకాపు కమిటీ ఆధ్వర్యంలో రేంజర్ హత్యను నిరసిస్తూ మండల బంద్ నిర్వహించారు. నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంకులు బంద్‌ను నిర్వహించాయి. అన్ని వర్గాలు రేంజర్ హత్యను ఖండించాలని, నిజాయితీపరులైన అధికారులను కోల్పోవడం సమాజానికి మంచిది కాదన్నారు. మండల పరిషత్ ఉద్యోగులు, ఎంఆర్‌పీఎస్, గిరిజన సంఘాలు, ప్రెస్‌క్లబ్ మండల కమిటీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం బంద్‌లో పాల్గొన్నారు. మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు లంకా నరసింహారావు, పులి సత్యం, శెట్టిపల్లి కృష్ణయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, రంగిశెట్టి రాము, భూపతి శ్రీనివాసరావు, యన్నం రాములు, చలవాది రామారావు, రామిశెట్టి రామారావు, పసుపులేటి రాధాకృష్ణ, సుంకర రామారావు, మక్కా రమేష్, బూసా శ్రీను, ఉసిరికాయల దయాకర్‌రావు, రామకృష్ణ, నానీ, కాకా మహేష్, కేశబోయిన నరసింహారావులు పాల్గొన్నారు.

## యుటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్**

పినపాక ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటీఎఫ్) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్, పినపాక మండల ప్రధాన కార్యదర్శి బీ.భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని ఆశ్రమ పాఠశాలను మోడల్ గురుకులం, కస్తూర్బా బాలికల విద్యాలయం, పినపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను బుధవారం సందర్శించి ఉపాధ్యాయులను కలిసి డిసెంబర్ 4న మణుగూరులో జరిగే యూటీఎఫ్ మహాసభలకు హాజరుకావాలని ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, వారి బదిలీలకు సంబంధించిన కాల నిర్ణయ పట్టికను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 4వ తేదీన మణుగూరులో జరిగే జిల్లా మహాసభలకు మండలం నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి కారం సీతారామయ్య, ట్రెజరర్ ఎం.ఇంద్రసేనారెడ్డి, అశ్వాపురం ప్రధాన కార్యదర్శి రాజారావు, నాయకులు టి.వెంకన్న, నిట్టా రాంబాబు, రాజా, రాజశ్రీనివాసు పాల్గొన్నారు.

## సైకిల్‌పైనే దేశాలు తిరుగుతున్నా : సంతోష్‌మిశ్రా

కొత్తగూడెం క్రైం, నవంబర్ 23 - ప్రభాతవార్త: కేవలం సైకిల్ పైనే దేశాలను చుట్టివస్తున్నానని, ఇప్పటి వరకు 6 నుంచి 7 లక్షల కిలో మీటర్లు తిరిగానని ఒడిశా రాష్ట్రానికి చెందిన సంతోష్‌మిశ్రా అన్నారు. లక్ష్మీదేవిపల్లిలోని వివేకవర్ధని డిగ్రీ, పీజీ కళాశాలలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన సదస్సును నిర్వహించారు. తాను సైకిల్ పైన శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, దేశాలలో తిరుగుతూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తునానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు రాజేందర్, శ్రీనివాస్, వివేకవర్ధని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సతీష్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మల్లేష్ పాల్గొన్నారు.

## అనుబోస్‌లో వ్యక్తిత్వ వికాస శిక్షణ

పాల్వంచ, నవంబర్23 - ప్రభాతవార్త: స్థానిక పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఇండెక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఇంటర్వ్యూలలో విజయాలను సాధించడం ఎలా, ర్యాంకులను సులభంగా పొందడం ఎలా, అనే అంశాలపై ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ యండమూరి వీరేంద్రనాధ్ అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ భరత్‌కృష్ణ మాట్లాడుతూ... తాను కూడా వీరేంద్ర అభిమానివని ఆయ ప్రసంగాలు విద్యార్థులను తప్పక ఉన్నతస్థాయికి తీసుకెళ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కృష్ణయ్య



జూలూరుపాడు, ప్రభాతవార్త: జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బేతాళపాడు గ్రామానికి చెందిన బొడ్డు కృష్ణయ్యను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రం అందించారు. ఉపాధ్యక్షుడిగా లచ్చు నాయక్, చాపలమడుగు నరసింహారావు, ముత్తిఏని రామయ్యలను నియమించారు.

# ఎస్‌ఈ సారు.. ఇది మీక తగునా.?

(మొదటి పేజీ తరువాయి..)

చూస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేటీపీఎస్ ఏడో దశ యాష్ పాండ్ బ్రిక్స్ తయారీ కేంద్రాన్ని యాజమాన్యం ఏర్పాటు చేసింది. అయితే ప్రతీ ఏడాది టెండర్లు పిలిచి స్థానికులకు వాటిని అప్పగించాలి. వాటి బాధ్యత, నిర్వహణ మొత్తం వారే చూసుకుంటారు. దాని ద్వారా వచ్చే ఆదాయం వారు ఉపాధి పొందుతారు. కానీ కేటీపీఎస్ ఏడో దశ యాస్‌ప్లాంట్ చూసుకుంటున్న ఎస్ఈ సార్ తనకు అనుకూలంగా ఉన్న వారికే, తన అనుచరులకే టెండర్లు ఇస్తూ దాని నిర్వహణ బాధ్యతలను ఆయన చూసుకుంటూ వచ్చిన దాంట్లో తన వాటా తీసుకుంటున్నాడు. దీనివల్ల ప్రభావిత ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అసలు టెండర్లు పిలవకుండానే గుట్టు చప్పుడు కాకుండా బడాబాబులకు నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తుండటంతో స్థానిక ప్రజలు జీవనోపాధి కోల్పోయి నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభావిత ప్రాంతాలకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ బ్రిక్స్ తయారీ కేంద్రం బడాబాబుల వశమైందని ఆరోపిస్తున్నారు. ఈ కేంద్రంలో యాజమాన్యం ఉచితంగా కరెంట్‌తో పాటు నీటి సరఫరా, బూడిదను కూడా అందిస్తుంది. అన్ని ఉచితంగానే ఇస్తున్నప్పుడు బడాబాబులు యాష్ బ్రిక్స్‌ను విక్రయిస్తూ లక్షలు, కోట్లు దండుకుంటున్నారు. అసలు బడాబాబులకు ఇవ్వాల్సిన అవసరం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**- టెండర్లను పిలవకుండానే ఏకపక్ష నిర్ణయం...**

కేటీపీఎస్ ఏడో దశ ఆధ్వర్యంలో నడుస్తున్న బ్రిక్స్ ప్లాంట్‌కు ప్రతీ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలలో టెండర్లు పిలుస్తారు. ఆ సమయంలో ఎవరైతే ఎక్కువ కోడ్ చేస్తారో వారికే టెండర్ ఖరారు చేస్తారు. అలా టెండర్ పిలుస్తున్నట్లు ప్రకటన చేయాల్సిన బాధ్యత సదరు ఇంచార్జి అధికారులపై ఉంది. అసలు టెండర్లు వేసే విషయం తెలుపకుండానే సదరు యాస్ ప్లాంట్ ఎస్ఈ మాత్రం తనకు అనుకూలంగా ఉన్న వారికే టెండర్లను ఖరారు చేస్తున్నట్లు ధృవీకరించి వారికే అప్పగించేస్తున్నారు. అసలు టెండర్లు పిలుస్తున్నారన్న విషయం తెలియకుండా తాము ఎలా వస్తామని, అసలు తమకు తెలియకుండా ఇదంతా జరుగుతోందని స్థానికులు చెప్తున్నారు. టెండర్లను పిలవకుండానే తాను టెండర్లు పిలిచినా ఎవరూ ఆసక్తి చూపడం లేదని, అందుకే వచ్చే ఒకరిద్దరితోనే పనికానిచ్చేస్తున్నామని సదరు అధికారి వివరణ ఇవ్వడం విడ్డూరంగా ఉందంటూ పలువురు చెప్తున్నారు. టెండర్లు పిలవకుండానే ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటూ బడాబాబులకు ఈ బ్రిక్స్‌ప్లాంట్‌ను అప్పగించేస్తున్నారు.

**- కేటీపీఎస్ ఏడో దశ బ్రిక్స్ ప్లాంట్‌లో గోల్‌మాల్...**

కేటీపీఎస్ ఏడో దశ బ్రిక్స్ ప్లాంట్‌లో అసలు ఎవరూ గుర్తించలేనంతగా గోల్‌మాల్ జరుగుతోంది. కేటీపీఎస్ ఏడో దశ బ్రిక్స్ ప్లాంట్‌లో యాజమాన్యం కరెంట్ ఫ్రీ, వాటర్ కూడా ఫ్రీ నే, బూడిద కూడా ఫ్రీ గానే ఇస్తుంది. అన్ని ఫ్రీగా వస్తుంటే ఇంకా ఎవరు దీన్ని వదులుకుంటారు చెప్పండి. కానీ ఇక్కడ ఉన్న సదరు ఎస్ఈ మాత్రం ప్లాంట్ మొత్తం పాతబడిపోయిందని, మొత్తం రిపేర్లు చేయించుకోవాలని, అందుకే ఎక్కువ మంది రావడం లేదంటూ చెప్తున్నారు. కానీ కొంతమంది బడా బాబులకు ఈ బ్రిక్స్ ప్లాంట్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఇచ్చేస్తున్నారు. అసలు బడాబాబులకు ఇవ్వాల్సిన అవసరం ఏముందని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేటీపీఎస్ ఏడో దశ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ బ్రిక్స్ ప్లాంట్ నుంచి వేల ఇటుకలు తయారు చేసి అమ్ముతారు. అయితే కేటీపీఎస్‌లో జరిగే నిర్మాణాలకు ఈ ప్లాంట్ నుంచే బ్రిక్స్ ఆర్డర్ ఇస్తారు. వేలల్లో ఇటుకలు అవసరం అవుతాయి. అలాంటప్పుడు ఆర్డర్లు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి ఈ బ్రిక్స్ ప్లాంట్ బడాబాబులకు కాసులు కురిపిస్తోందనే చెప్పాలి. లక్షలు, కోట్లలో ఇన్‌కం వస్తుంది. ఇందులో టెండర్‌ను ఇచ్చిన ఎస్ఈకి కూడా కమీషన్ ఇస్తుండటంతో గప్‌చుప్‌గా తనకు అనుకూలంగా ఉన్న వారికి అప్పగించేస్తున్నాడనే ఆరోపణలు వినవస్తున్నాయి. కమీషన్లకు కక్కుర్తి పడి టెండర్లను పిలవడం లేదని చెప్పకనే చెప్తున్నారు.

**- పెద్దబాస్ ఆశీస్సులతో పదేళ్లుగా కొనసాగుతున్న ఎస్ఈ...**

ఏ అధికారికి అయినా ఐదేళ్ల తరువాత బదిలీలు జరగడం సర్వసాధారణం. ఎందుకంటే ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే వారిని ఐదేళ్లకొకసారి బదిలీలు చేస్తారు. అయితే కేటీపీఎస్ ఏడో దశ యాష్‌ప్లాంట్‌కు ఇంచార్జిగా ఉన్న ఎస్ఈ మాత్రం బాధ్యతలు చేపట్టి పదేళ్లు అయిపోయినా అక్కడే ఉండటం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఒకే విభాగంలో ఉండే అధికారి ఆ విభాగంపై గట్టి పట్టు ఉంటుంది. అందరూ మారినా కానీ ఈ సారు మారడం లేదు. పెద్ద బాస్ ఆశీస్సులు మెండుగానే ఉన్నాయని, అందుకే బదిలీ కావడం లేదంటూ చెప్తున్నారు. స్వలాభం కోసమే ఇలా చేస్తున్నారని, పెద్ద బాస్‌కు కూడా ముడుపులు చెల్లించుకుంటూ తన బదిలీని ఆపుకుంటున్నట్లు తెలుస్తోంది.

**- ఈ విషయంపై విచారణ చేయిస్తాం : జెన్కో డైరెక్టర్ అజయ్‌కుమార్ వివరణ...**

బ్రిక్స్ ప్లాంట్‌కు సంబంధించి టెండర్ పిలిచే ఇస్తున్నాం. బ్రిక్స్ ప్లాంట్‌ను లీజుకు ఇచ్చినప్పుడు నెలకు ఇంత రెంట్‌అని కట్ అవుతుంది. ఎవరు ఎంత కోడ్ చేస్తే వారికే ఇస్తున్నాం. ఈ ప్లాంట్ కూడా పాతదై పోయింది. ఎప్పుడూ మరమ్మతులు వస్తుంటాయి. వాటిని మరమ్మతులు చేయించుకోవాలనే ఆలోచనతో ఎవరూ కోడ్ చేయడం లేదు. జనవరి, ఫిబ్రవరిలో మళ్లీ టెండర్లు పిలుస్తారు. విచారణ చేస్తాము. రెండు రోజులు మణుగూరు వెళ్లిన తరువాత శనివారం కేటీపీఎస్‌కి వస్తాను. అప్పుడు పూర్తి విచారణ చేయిస్తాను. అవినీతి, అక్రమాలు జరుగుతున్నట్లు తెలితే చర్యలు తీసుకుంటాం.




# నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

**మణుగూరులో విశ్వబ్రాహ్మణుల వనభోజన మహోత్సవంలో ఆ సంఘం నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:*




నిరుపేద విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం హనుమాన్ టెంపుల్ వద్ద గల శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వన ఊరు మన మండలం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనసమారాధన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు మండలంలో విశ్వబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి రూ. 25లక్షలు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, ఏర్పాటుకు తమ వంతు సహకారం అందజేశారన్నారు. మలి దశ ఉద్యమంలో శ్రీకాంతాచారి తెలంగాణ ఏర్పాటుకు ఆత్మబలిదానం చేసుకున్నారన్నారు. విశ్వ బ్రాహ్మణులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును రానున్న ఎన్నికల్లో గెలిపించేందుకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. తొలుత పీవీ చారి, బి.శ్రీనివాసచారి, శ్రీవేదగాయత్రీ దేవాలయం ధర్మకర్త వసంతాచార్యులు, రాంమ్మోహన్‌చారి, ఏఎం చారిల దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీవీ గంగాచారి, సింహాద్రి వీరభద్రాచారి, శ్రీనివాసచారి, వీరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## కంటి రోగులకు మందుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:*



ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పథకం కింద కంటి ఆపరేషన్ చేయించుకున్న యశోద అనే మహిళకు బుధవారం మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్‌కుమార్, ఆర్ఎంవో డాక్టర్ నరేష్‌ల చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. మణుగూరు, కరకగూడెం, పినపాక, అశ్వాపురం మండలాల్లో కంటి శుక్లాలు గలవారు మణుగూరు ఏరియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేత్రవైద్య అధికారి జి.సంజీవరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ దేవి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెద్దల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ఆరు నెలలుగా కోడిగుడ్ల బిల్లులు, 6నుండి 8వ తరగతికి సంబంధించిన విద్యార్థుల జనరల్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వారన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక సరైన జీతం లేక అరిగోస పడుతున్నారని,వారి కష్టాలకు ప్రభుత్వం కూడా స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే 6నెలల బిల్లులు విడుదల చేయని పక్షంలో మధ్యాహ్న భోజన కార్మికులందరిని సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొమరం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మిషన్ భగీరథ నీరు సరఫరా

*అశ్వాపురం,నవంబర్23,ప్రభాతవార్త.*



మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మిషన్ భగీరథ త్రాగునీటిని ప్రధానో పాధ్యాయుడు ప్రేమ్‌సాగర్ నల్లాలు తిప్పి ప్రారంభించారు.పాఠశాలకు మిషన్ భగీరథ పైపులు కనెక్షన్ ఇచ్చినప్పటికీ,సరియైన ట్యాంక్ సదుపాయం లేకపోవడంతో నీరు వృధాగా పోయేది.మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ నీటికొరకు సంప్ నిర్మాణం చేపట్టి,రెండువేల లీటర్ల సామర్థ్యంగల ట్యాంకులను ఏర్పాటుచేసి,మోటార్ ద్వారా పంపింగ్ చేసి,నల్లాలద్వారా అందజేయడంతో విద్యార్థుల త్రాగునీటి సౌకర్యం సులువైంది.

## రేంజర్ మృతిపట్ల రెవెన్యూ సిబ్బంది సంతాపం

*అశ్వాపురం,నవంబర్23,ప్రభాతవార్త.*



చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామపంచాయితీ శివారులోవున్న ఎర్రబోడులో మంగళవారం గొత్తికోయల దాడిలో మృతిచెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావుకు బుధవారం తహశీల్దార్ వి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తహశీల్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో వున్న అధికారిపై గొత్తికోయలు వేటకొడవళ్ళతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ,ఇది సమాజానికి గొడ్డలిపెట్టు లాంటిదని,మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కూనవరం-బొంబాయి కాలనీ రోడ్డు మరమ్మత్తులు చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మణుగూరు రైల్వే గేట్ నుంచి బొంబాయి కాలనీ వరకు సత్వరమే రోడ్డు మరమ్మత్తులు చేయాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్కే నాసర్‌పాషా సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఆయన బుధవారం కూనవరం రైల్వే గేట్ వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రోడ్డు అధ్వానంగా తయారైందని, కూనవరం గ్రామస్తులతోపాటు కాలనీ వాసులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐఎఫ్‌టీయూ నాయకులు ఎ.మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి సేవా సమితి అల్పాహారం పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది కార్మికుల కుపైగా శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం సత్యసాయిబాబా 97వ జయంతి వేడుకల్లో భాగంగా అల్పాహారం, స్వీట్ ప్యాకెట్లు అందజేశారు. అనంతరం అమ్మా, నాన్న వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కన్వీనర్ సతీష్‌కుమార్ తెలిపారు.

## మొండికుంటలో పోడు భూముల గ్రామసభ

*అశ్వాపురం,నవంబర్23,ప్రభాతవార్త.*




ప్రభుత్వ ఆదేశాలమేరకు మొండికుంట గ్రామపంచాయితీలో బుధవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన పోడుభూముల గ్రామసభ నిర్వహించారు.సభలో ముందుగా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామపంచాయితీ శివారులోవున్న ఎర్రబోడులో మంగళవారం గొత్తికోయల దాడిలో మృతిచెందిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావుకు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు.మొండికుంట హాబిటేషన్‌లో 453మంది పోడుభూమి హక్కుపత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా,242మంది దరఖాస్తుదారుల భూములు సర్వేచేసి,సబ్‌డివిజనల్ కమిటీకి సిఫార్సు చేశామని,మిగిలిన 211మందిలో కొందరు భూమిపై సాగులో లేరని,కొన్ని భూములలో అటవీ అధికారులు మొక్కలునాటడం జరిగిందని,మరికొంతమంది సర్వేకు అందుబాటులో లేకపోవడంతో సర్వే పూర్తి కాలేదన్నారు.సర్వే పూర్తయిన వారికి పోడుపట్టాలు అందజేయాలని,సర్వే చేయనివాటిని సర్వేచేయాలని గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,ఎంపీటీసీ కమటం నరేష్,ఎఫ్ఆర్‌సీ కమిటి అధ్యక్షుడు కొమరం నర్సింహారావు,కార్యదర్శి తెల్లం లాలయ్య,ప్రత్యేక అధికారి సాయి కార్యదర్శి సైదులు,పోడుసాగుదారులు పాల్గొన్నారు.

## ఫీవర్ సర్వేను పరిశీలించిన డాక్టర్ దుర్గానరేష్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23:*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం పగిడేరు పంచాయతీలోని శాంతినగర్‌లో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ దుర్గానరేష్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు. అనంతరం విజయనగరం, పగిడేరు సబ్ సెంటర్లను సందర్శించి రికార్డులు పరిశీలించారు. సమయ పాలన పాటించాలని, షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులైన వారికి ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, సుజాత, శైలజ, కౌసల్య, దుర్గాభవానీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దగాకోరు మాటలతో రైతులను మోసం చేస్తున్న సర్కారు: లక్కినేని

## -రైతుల సమస్యలపై 24, 30, డిసెంబర్ 5న నిరసనలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం దగాకోరు మాటలతో రైతులను మోసం చేస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్ ఆరోపించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంతో ఎంతో మంది రైతులకు పట్టాపుస్తకాలు రాక రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేసి రైతులందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇక పట్టాలు లేని రైతులకు రైతుబంధు రాకపోవడంతో రైతులు పట్టాల కోసం చెప్పులరిగేలా తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారన్నారు. రూ.50వేలలోపు వరకు మాత్రమే రుణపాఫీలు అయ్యాయని 50వేలకు పైగా ఉన్నవారికి రుణమాఫీలు కాకపోవడంతో రాష్ట్రంలో 50శాతం మంది రైతులు రుణమాఫీలు కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరికొంత మంది రైతులకు రెండు మూడు బ్యాంకుల్లో రుణాలున్నాయని అందువల్ల ఎంతో మంది రైతులకు రుణమాఫీలను సైతం చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం కొంత మంది రైతులకు ఇచ్చిన రూ.2వేలను మీరు అర్హులు కాదంటు తిరిగి రూ.2వేలు చెల్లించాలని నోటీసులను జారీ చేయడం ఏంటని అన్నారు. రైతుల ఖాతాల్లో రూ.2వేలు ఎవ్వరు వేయమన్నారని వేసిన సొమ్మును తిరగి అడగటమేంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పట్ల, రైతుల పట్ల, ప్రతిపక్షాల పట్ల వివక్షతను చూపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర పీసీసీ ఆదేశాల మేరకు ఈ నెల 24న మండల కేంద్రంలో, 30న నియోజకవర్గ కేంద్రంలో, డిశంబర్ 5వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమాలను నిర్వహించన్నుట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాల్లో పెద్దఎత్తున రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వైద్యులు గుగులోత్ రవికుమార్, ధళ్‌సింగ్‌నాయక్, డానియేల్, పులిసైదులు, సుదర్శన్‌కోరి, మహబూబ్, అవదూర్తి శంకర్, మసూద్, లక్ష్మినారాయణ, వర్మ, శ్రీరాములు, యశ్వంత్, మోహన్, బొల్లి రామారావు, భూక్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్విరామంగా శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్



ఇల్లెందు టౌన్, ప్రభావార్త:

ఇల్లెందు పురపాలకంలోని 24 వార్డులతో పాటు ప్రధాన రహదారిని సైతం గడిచిన పది రోజులుగా స్వచ్ఛ సర్వేక్షన్-2023లో బాగంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టామని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. స్పెషల్ శానిటైజేషన్‌లో బాగంగా 10 రోజులుగా వార్డులతో పాటు పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తాచెదారన్ని తొలగించినట్లు తెలిపారు. హరిత హారంలో నాటిని రహదారికి ఇరువైపులా ఉన్న మొక్కల వద్ద ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను సైతం తొలగించి ప్రధాన రహదారిని శుభ్రం చేసినట్లు పేర్కొన్నారు. ఇక కరెంట్ ఆఫీస్ నుంచి ఇల్లెందు ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను సైతం మరమ్మత్తులు చేయించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. ఈ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిరంతరామంగా కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇక నుంచి 24 వార్డులకు సంబందించి ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ప్రతి బుధవారం ఒక్కో వార్డుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి వార్డులో పనులన్నీ పూర్తయ్యే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వార్డులో పనిమొత్తం అయ్యేంత వరకు సిబ్బంది ఆ వార్డులోనే విధులు నిర్వహించేలా కొత్త విధానానిన ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్, జేకే శ్రీను, కడకంచి పద్మ తదితరులు, కడకంచి వీరస్వామి పాల్గొన్నారు.

# ఉర్సోత్సవం..మహద్భాగ్యం..నయనానందకరం..

## -మతసామరస్యానికి ప్రతీకగా ఉర్సుమహోత్సవ నిర్వహణ- భారీగా తరలి వచ్చిన భక్త జనం

ఇల్లెందు, ప్రభాతవార్త :

దారులన్నీ దర్గావైపై..ఎటుచూసినా మతాలకతీతంగా భక్తజనం.. పట్టణమంతా అధ్యాత్మిక శోభతో పరిఢవిల్లింది.. వేలాదిగా తరలివచ్చిన భక్తజనమంతా ఉర్సోత్సవం... మహద్భాగ్యం.. నయనాందకరం అంటూ ఆధ్యాత్మిక చింతనతో భక్తులు తన్మయత్వం





పొందారు..శాంతికి ప్రతిరూపంగా భక్త జనమంతా తెల్లని వస్త్రాలు ధరించి ఎంతో క్రమశిక్షణతో పట్టణంలోని హాజరత్ హుస్సేన్-హుసేన్ నాల్‌హైదర్ ఆస్థాన్ నుంచి సత్యనారాయణ పురంలోని దర్గాకు పవిత్ర సంధల్‌ను జరఫ్‌లతో ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. సంధల్ ఉరేగింపు కార్యక్రమంతో శనివారం పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. ఊరేగింపుగావెళ్తున్న సంధల్‌కు అడుగడుగునా భక్తులు పవిత్ర జలాలతో స్వాగతం పలికారు. పట్టణంలోని దర్గా నుంచి ప్రారంభమైన సంధల్‌ఊరేగింపులో ఆలయ మాలిక్‌లు, అయ్యప్ప మాలధారకులు ప్రసాదాల ను తీసుకెళ్లారు. కులమతాలకు అతీతంగా సాగిన ఉర్సోత్సవంలో పాల్గొనేందుకు జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడంతో సత్సనారాయణ పురం అటవీప్రాంత మంతా జనసం ద్రంగా మారిందినే చెప్పొచ్చు.

మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సోత్సవం..

19 సంవత్సరాలుగా ఇల్లెందులో కొనసాతున్న హాజరత్ ఖాసీందుల్వా దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు శనివారం ఇల్లెందులో కన్నుల పండువగా 20వ ఉర్సు ఉత్సవం జరిగింది. ఇల్లెందులోని నెం.2బస్తీలో వెలసిన హాజరత్ ఖాసీం దుల్వా హుస్సేన్-హుస్సేన్ దర్గాకు సంభందించి ఈ ఉర్సోత్సవం ఎంతో కన్నుల పండువగా సాగుతుంది. ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి తర్వాత వచ్చే అమావాస్య రోజున నిర్వహించే ఈ ఉర్సు మహోత్సవంకు క్రమక్రమేనా భక్త జనం పెరుగుతూ వస్తోంది. గతంలో పట్టణానికే పరిమితమైన ఈ ఉర్సోత్సవంను తిలకించేందుకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రా నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. నమ్మికొలిచిన వారి కోర్కెలు తీర్చే ఆధ్యుడుగా హాజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ విరాజిల్లుతున్నాడని భక్తులు పేర్కొంటున్నారు.



వనంలో వెలసిన భగవంతుడిని దర్శించుకునేందుకు అశేశజనం ఆరాటపడ్డారు. ఆ భగవంతున్ని దర్శించుకుని తమ సమస్యలను గట్టెక్కించాలని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గంథంను ముందు రోజు ఊరేగింపుగా తీసుకొని రాగా జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య హాజరై పూజలు చేశారు. ఊరేగింపులో ఒంటెలు, గుర్రాల బగ్గీలతో రథాలను ఊరేగించారు. మాలిక్ లక్ష్మినారాయణ గంథం తీసుకొచ్చే కార్యక్రమంలో ముందుండి నడిపించారు. డిఎస్‌పి రమణమూర్తి సీఐ రాజు, ఎస్సైలు శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# ఇల్లెందు వార్త

## ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ముందుకు సాగాలి



గుండాల, నవంబరు 23 ప్రభాతవార్త :

ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ,ముందుకు సాగాలని జడ్‌పిఎస్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కిషన్ అన్నారు. స్థానిక హైస్కూల్లో బుధవారం పదవతరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించి ఆయా సబ్జెక్ట్‌లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సలహాలు, సూచనలు ఇచ్చారు. సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను సంప్రదించాలని కోరారు. 10వ తరగతి విద్యార్థులకు మార్చి 2023లో వార్షిక పరీక్షలకు ఉన్న సమయాన్ని సద్వినియోగంచేసుకొని శ్రద్ధగా ప్రిపేర్ కావాలని అన్నారు. వార్షిక పరీక్షల్లో 10 జిపిఎ సాధించిన ప్రతీ ఒక్క విద్యార్థికి 1000రూ నగదు ప్రోత్సాహకం అందించనున్నట్లు ప్రకటించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

రైతుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చలగాటమాడుతున్నాని రక్తాన్ని చెమటగా మార్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించకపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని కాంగ్రెస్ నియోజకరవ్గ నాయకులు డాక్టర్.గుగులోత్ రాంచందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మసివాగు ప్రాంతంలో పర్యటించిన ఆయన ప్రధాన రహదారి పై మొక్కజొన్నలను ఆరబోసిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. రుణమాఫీలు ఒకే దఫాలో మాఫీ చేస్తామని చెప్పి నేటికీ రాష్ట్రంలో సగం మంది రైతులకు రుణమాఫీలు చేయలేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత మాటలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సమాయాత్తం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమం, ప్రజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. తనక్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా కలిగిస్తుందన్నారు. నిరుపేదలు పెళ్లి చేయడం కష్టంగా ఉన్న తరుణంలో ముఖ్యమంత్రి ఎవరికీ రాని ఆలోచనతో తాను పేదలకు ఆదుకునేందుకు కల్యాణలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ఇల్లెందు, టేకులపల్లి, గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాలకు చెందిన 35 మంది లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.13,24,000 చెక్కుల రూపంలో అందజేశారు. ఇద్దరు లబ్దిదారులకు ఎల్‌వోసీ చెక్కులను అందజేశారు. కల్యాణలక్ష్మి పథకం కింద 116 మందికి రూ.1,00,116 చొప్పున చెక్కులను మొత్తం రూ.1,16,00,456 అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, బయ్యారం ఎంపీపీ చేపూరి మౌనిక, ఇల్లెందు వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పీఏసీఎస్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, ఇల్లెందు కోఆప్షన్ సభ్యుడు ఘూజి, తహసిల్దార్ కృష్ణవేణి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** పిసిసి, సిఎల్పీ, డిసిసి ఆదేశాలతో రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగళ్ళపు చెన్నకేశవరావు ఇంటివద్ద జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్, రుణమాఫీ, పోడు భూముల సమస్యలు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 24న మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద, 30న నియోజకవర్గ కేంద్రంలో, డిసెంబర్ 5న జిల్లా కలెక్టరేట్ల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని అందుకే రైతుల కోసం రైతు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ఈ క్రమంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పోడు భూముల సమస్యలు లేకుండా పోడు సాగుదారులందరికి సర్వేచేసి హక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఎస్‌కె బాబు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణా ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వండి

## ఫోరం జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు

**ఖమ్మం, ప్రభాతవార్త** ప్రభుత్వ పథకాలైన దళిత, గిరిజన బంధు, డబుల్ బెడ్‌రూమ్స్ కేటాయింపుల్లో 20 శాతం మేర తెలంగాణా ఉద్యమకారులకు కేటాయించాలని తెలంగాణా ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం ఇక్కడ జరిగిన సంఘం విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో అక్కడ ఉద్యమకారులకు ప్రభుత్వం పథకాల్లో 20 శాతం ప్రాధాన్యత నిస్తూ అక్కడ ఉద్యమకారులకు తగు రీతిలో న్యాయం చేస్తుందన్నారు. అదే విధంగా ఇక్కడ వారికి కూడా ప్రభుత్వం తగు రీతిన గౌరవం ఇవ్వాలన్నారు. అనేక మంది ఉద్యమకారులు తొలివిడతలో పోరాడితే మలి ఉద్యమంలో అనేక మంది ఉద్యమకారులు వారి స్ఫూర్తితో రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని రాష్ట్రా సాధనకు తమ జీవితాలను ఫణంగా పెట్టి పోరాడారన్నారు. అనేకమంది ఎన్నో రోజులుగా జైలు జీవితం గడిపారన్నారు. మీరు ఇచ్చిన ప్రతి పిలుపునకు స్పందిస్తూ కార్యాచరణ అమలు చేయడంలో మలి దశ ఉద్యమకారుల చూపిన తెగువను మీరు స్వయంగా మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొని పోరాటాలను విజయవంతంచేసిన ఉద్యమకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ముఖ్యంగా పార్టీపై ఉందన్నారు. దళిత, గిరిజన, డబుల్ రూమ్స్ విషయంలో అనేక మంది దళారులు ప్రవేశం చేసి అర్హులైన వారికి దక్కకుండా పక్క దారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని తెలంగాణా ఫోరం తీవ్రంగా ఆక్షేపిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాలను గమనించి ఉద్యమకారులకు 20 శాతం కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒక ప్రభుత్వం తమ విజ్ఞప్తిని పెడచెవిన పెట్టి ఉద్యమకా రులకు అన్యాయం చేస్తే తాము కూడా కార్యాచరణ ప్రకటించి ఆ మేరకు ఉద్యమాలు నిర్వహించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ హత్య ఉదంతంలో ప్రభుత్వ లోపాలు ఉన్నాయని సమావేశం అభిప్రాయడుతున్నట్లు చెప్పారు. ఒక వైపు ప్రభుత్వం ప్రజలను, మరో వైపు అధికారులను ఉసికి గొలిపి వారి మధ్య వైరం పెంచుతూ ఇలాంటి హత్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లననే జరిగిందని, ఇక నుంచైనా ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫోరం డిమాండ్ చేస్తుందన్నారు. ఏ పథకంలోనైనా తెలంగాణ మలి దశ ఉద్యమకారులకు అన్యాయం జరిగితే ఫోరం సహించదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర నాయకులు పాలకుర్తి కృష్ణ, సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం, ఖమ్మం పట్టణ కన్వీనర్ షేక్ అన్వర్ , షేక్ మస్తాన్ పాల్గొన్నారు.



## పోడు భూముల గ్రామ సభ నిర్వహణపై ప్రచారం

**కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా పంచాయతీ సిబ్బంది ప్రచారం నిర్వహించారు.గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న పోడు భూముల గ్రామ సభ నిర్వహణపై ప్రచారం నిర్వహించారు.మైకు ద్వారా ప్రచారం చేసి సాగుదారులకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు.దరఖాస్తు దారులుగ్రామసభలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ లూసీ కోరారు.అటవీ హక్కుల కమిటి తీర్మానం ప్రకారం పోడు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు అందించే దిశగా ప్రభుత్వం ముందుకుసాగుతున్నట్లు తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రైతు పోరుబాట

## ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి

**కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:** టీపీసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఉదయం 10 గంటలకు కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రైతు పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి బుధవారం తెలిపారు. ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని,అర్హులైన రైతులందరికి పట్టాదారు పాసు పుస్తకాలను ఇవ్వాలని కోరారు.రైతు రుణమాఫీ, పంట రుణాలు, నిత్యావసర వస్తువులు అధిక ధరలపై ధర్నా నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను స్థానిక తహశీల్దార్‌కి అందజేయటం జరుగుతుందన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దివ్యాంగుల వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**దమ్మపేట, నవంబర్ 23 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని భవిత కేంద్రంలో ఈనెల 25న నిర్వహించనున్న దివ్యాంగుల వైద్యశిబిరాన్ని 18సంవత్సరాల లోపు వయస్సుగల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారిని లక్ష్మి తెలిపారు. ఈ శిబిరంలో ప్రత్యేక అవసరాల పిల్లలను పరీక్షించి వారికి అవసరమైన ఉపకరణాలను ఉచితంగా అందేజేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి సదరం సర్టిఫికెట్‌లో 40శాతం కన్నా ఎక్కువగా ఉన్నవారు హాజరు కావాని, ఒకవేళ సదరం సర్టిఫికెట్ లేకపోతే స్థానిక ప్రభుత్వ వైద్యుని ధృవీకరణ పత్రం తీసుకొని దానిపై ప్రధానోపాధ్యాయుల సంతకం, ఆదార్‌కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలతో హాజరు కావాలని సూచించారు.

## రేంజర్ పై దాడి అమానుషం

**దమ్మపేట రూరల్ ,నవంబర్ 23 ప్రభాతవార్త :** అటవీశాఖలో రేంజర్‌గా విధులు నిర్వహిస్తూ దుండగుల చేతిలో హత్యకు గురైన చలమాల శ్రీనివాసరావు అకాల మృతిపట్ల మండలానికి చెందిన మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



మున్నూరు కాపు కులానికి చెందిన చంద్రుగుండ అటవీశఖాధికారి పై మంగళవారం ఆగంతుకులు చేసిన దాడిని హేయమైన చర్యగా ఖండించారు.అంచెలంచెలుగా ఎదుగుతూ ,నిస్వార్థ సేవకుడిగా విధులు నిర్వహిస్తున్న చలమాల లేని లోటు డిపార్ట్‌మెంట్ కు, ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో చిన్నశెట్టి రమేష్, యుగంధర్, పగడాల రాంబాబు, చిట్టిబాబు, వలసాల నర్సింహారావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.




## 26,27తేదీల్లో కిసాన్ మోర్చ శిక్షణా తరగతులు



**దమ్మపేట, నవంబర్ 23 ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26,27 తేదీల్లో జరగనున్న కిసాన్ మోర్చ శిక్షణా తరగతులపై మండల బిజెపి నాయకులు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కిసాన్ మోర్చ శిక్షణ తరగతుల విజయవంతంపై, నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు కోనేరు నాగేశ్వరావు, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, బిజెపి మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు చెన్ను రామారావు, మడివి రవి, నాగబాబు, ఉడతనేని విశ్వేశ్వరావు, పాకనాటి లక్ష్మణరావు, డాక్టర్ బాలాజీ, ముసుగు రమేష్, మల్లిఖార్జున, చిలకా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయిబాబ జయంతి వేడుక



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 23 ప్రభాతవార్త:** భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబ 97వ జయంతి వేడుకలను బుధవారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోనేటిబజార్‌లో గల సత్యసాయి కల్యాణ మండపం వద్ద సత్యసాయి సేవా



సమితి ఆధ్వర్యంలో సా వ్మివారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఓంకారము, సుప్రభాతం, నగర సంకీర్తన, జ్యోతిప్రజ్వలన, అనంతరం సామూహిక సత్యసాయి వ్రతాలను నిర్వహించారు. సాయంత్రం దీపాలంకరణ, భజన, స్వామివారి ఊలయ సేవ, మంగళహారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. మద్యాహ్నం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఏర్పాటు హామీని తక్షణమే అమలు చేయాలి




వైరా,నవంబర్23,ప్రభాతవార్త: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) ఖమ్మం జిల్లా 22వ మహాసభల సందర్భంగా పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వరనయంలో వైరా కేంద్రంలో కొత్త బస్టాండ్ సెంటర్ నుండి వాసవి కళ్యాణ మండపం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వాసవి కళ్యాణ మండపంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు, పౌరహక్కుల నేత శిరీష, పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్‌లు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ అసమాన పోరాటాల ద్వారా ఏర్పడిన తెలంగాణలో ప్రభుత్వాల అలసత్వం కారణంగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో విద్యార్థి మేధావులను, లక్షలాది విద్యార్థులను ప్రతి ఏడాది అందిస్తున్న ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయం నేటికి ఏర్పాటు చేయకపోవడం అన్యాయమని అన్నారు. ఎన్నికల ముందఉ ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీల వర్షం కురిపించిన పాలకులు ఆ హామీల అమలుకు మాత్రం అడుగు కూడా ముందుకు వేయడం లేదని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీస నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కొఠారి కమీషనర్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30% నిధులు కేటాయించాలని, సిఫార్సు చేసిందని, కాని పాలకులు కనీసం 6% కూడా నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనే బాధ్యతను పాలకులు విస్మరించి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఏర్పాటుకు పూనుకుంటూ విద్యను పేదవారికి దూరం చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020 పేరుతో కార్పొరేట్, విదేశి విద్యకు ఎర్రతివాచిపరుస్తుందని అన్నారు. మోడీ పాలనలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, పరిశోధనలు నీరుగారిపోతాయని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు ప్రారంభించాలని, లేనియెడల రాబోయే రోజుల్లో విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎన్.ఆజాద్, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా కోశాధికారి కిరణ్, నాయకఉలు దీపికా, శశి, సతీష్, లక్ష్మణ్, శివ, వాసు, ఉమేష్, జగదీష్, గోపి, సతీష్, రమ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.




## ఎఫ్ఆర్ఓ హత్య పట్ల రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 23: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల అటవీశాఖ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావును విధి నిర్వహణలో హత్యకు గురికావడం పట్ల నిరసిస్తూ బుధవారం మండల రెవిన్యూసిబ్బంది నల్లబ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో తమ నిరసనను తెలిపారు. తాహశీల్దార్ కోట రవికుమార్ ఆధ్వర యంలో రెవిన్యూ సిబ్బంది ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు మృతి పట్ల రెండు నిముషాల పాటు మౌనం పాటించి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన ్న అధికారులను హత్య చేయడం సరైన పద్దతి కాదన్నారు ఈ కార్యక్రమంలో డిటి కె లక్ష్మీ, ఆర్ఐలు బాను, నరసింహారావులతో పాటు సిబ్బంది విఆర్ఎలు పాల్ ్గన్నారు

# నిరంతరం సేవ చేస్తాం: డాక్టర్ కాపా



వైరా,నవంబర్23,ప్రభాతవార్త: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ లయన్ రాయపూడి వెంకటేష్ సతీమణి రాయపూడి రజిని పుట్టినరోజు సందర్భంగా నిరుపేద మహిళ షేక్ దౌలతుబేగంకు కుట్టుమిషన్ అందించారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో నిరంతరం సేవలు అందిస్తామని అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని, సహాయం అందింనప్పుడే తృప్తి ఉంటుందని తెలిపారు. వైరా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు మాట్లాడుతూ వైరాలో రెండు లయన్స్‌క్లబ్‌లు కూడా విశిష్ట సేవలు అందజేస్తూ పేదలను నిరుపేదలను విద్యార్థులు ఆదుకుంటూ జిల్లాలోనే గుర్తింపుతెచ్చారని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాం క్షలు సభ్యులందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, జిల్లా రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని సునీత, నూకల శ్రీనివాసరావు, సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు, చక్రవర్తి, కొల్లా రాంబాబు, రాయపూడి నారాయణరావు, ఉష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 23: సింగరేణి మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్దులకు పాఠశాల ప్రధానోపాద్యాయులు అజ్మీర వీరూనాయక్ ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు ఈ సందర్బంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తుందని విద్యార్దులకు ఆంగ్ల మాద్యమంలో బోదన నిర్వహిస్తున్నారన్నారు. ఒకటి నుండి 5వరకు విద్యార్దులందరికీ దుస్తులను అందజేసామన్నారు ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్దులు విద్యారంగంలో తమ ప్రతిభను కనబరుస్తూ వివిధ పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ఉన్నత స్తానంలో ఉన్నారన్నారు గ్రామాల్లో తలి ్లదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తొలిగిపోయిన కరెంట్ కష్టాలు....

కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త: కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పంట పొలాల మధ్యలో ఉండటం వలన కాలిపోయినప్పుడు బయటకు తీసుక రావడానికి సుదీర్ఘకాలంగా అవస్థలు పడుతున్నారు.దీంతో రైతులు అట్టి సమస్య పరిష్కారం కొరకు కొత్త లింగాల విద్యుత్ అధికారులకు విన్నవించుకన్నారు.ఈ విషయంను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సత్వరమే రైతుల కష్టాలు గుర్తించిన అధికారులు పొలాల్లో మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా సుమారు రూ.లక్షను సంస్థ వెచ్చించి రోడ్డు పక్కకి మార్చడం జరిగింది.కామేపల్లి లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్ దగ్గరుండి అట్టి పనులు పూర్తి చేయించారు.విద్యుత్ అధికారుల స్పందన,ప్రత్యేక చొరవను కిష్టాపురం రైతులు బుధవారం ప్రశంసించారు .సమస్య పరిష్కారానికి కృషి చేసిన విద్యుత్ ఇంజనీర్ అధికారులకు, ఉద్యోగులు,సిబ్బంది, లైన్‌మెన్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



## మణికంఠ పీఠం స్వాములు పూజలు

కామేపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త: కామేపల్లి అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 20వ,రోజు మణికంఠ పీఠం స్వాములు దుంపటి ఉపేందర్‌స్వామి,గుగ్గిళ్ళ నిఖిల్‌స్వామి, ముప్పల రాము స్వామి, తిరపయ్యస్వామి, రాజేష్ స్వామి, నవీన్ స్వామి పడిపూజ నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు.సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో గురుస్వాములు తంగిళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, భాగం రామారావు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, గుగ్గిళ్ళ రవి స్వామి, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు



వైరా,నవంబర్23,ప్రభాతవార్త: బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ 55వ జన్మదిన వేడుకలను అసెంబ్లీ బిఎస్పి టీమ్ ఘనంగా టౌన్‌లో ర్యాలీ నిర్వహించి ఇండోర్ స్టేడియం వద్ద జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వరరావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్రి కృష్ణ, మట్టే గురుమూర్తి, పిసి వీరస్వామి, వైరా అసెంబ్లీ అధ్యక్షులు బానోతు రాంబాబునాయక్, వైరా టౌన్ నాయకులు కొమ్ము రాంబాబు, నల్లగట్ల ప్రవీణ్, కంకణాల శ్రీనాథ్, గొల్లమందల వంశీ, తంబర్ల నర్సింహారావు, యంగల నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వనసమారాధన కార్యక్రమం



వైరా,నవంబర్23,ప్రభాతవార్త: నియోజకవర్గ అధ్యక్షులు కుదురుపాక దర్గా ఆధ్వర్యంలో వనసమారాధనఘనంగా జరిగింది. రిటైర్డ్ పోలీస్ అశోక్‌కుమార్ మాట్లాడుతూపోటీ ప్రపంచంలో రాణించాలంటే పిల్లలను మంచిగా చదివించి ప్రతిఒక్క ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.. ఆటలు పాటలు డ్యాన్సులు భోజనాలు చేసే అందరూ ఉల్లాసంగా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, దేవరకొండ సైదులు, డిఆర్‌వో నారాయణ, కుదురుపాక మోహన్‌రావు, నాగభూషణం, దేవరకొండ శ్రీనివాసరావు, కుదురుపికా శ్రీహరి, గజ్జల రామకృష్ణ, నరసరావు, సాంబ శ్రీను, కృష్ణ, మురళీకృష్ణ, అప్పారావు, సోమలపల్లి వెంకటేశ్వరరావు, వెంకటకృష్ణ, కొల్లిపాక వెంకటేశ్వరరావు, గుడివాడ వెంకటేశ్వరరావు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 23





కార్తీక మాసం చివరి రోజు సందర్బంగా బుధవారం కారేపల్లిలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజార గుండు రామచంద్రమూర్తి ఆద్వర్యంలో అబిషేకాలు, అలంకరణలు , బిల్వార్చన, కలువ పూలతో పూజలు జ్యోతిర్లింగ దీపాలంకరణ నిర్వహించారు. కారీ ్తకమాసం సందర్బంగా పార్వతీ పరమేశ్వరుని శాంతి కళ్యాణంతోపాటు కోలాటం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిలభారత రైతుసంఘం మహాసభలు జయప్రదం చేయాలని ఇంటింటి ప్రచారం



**తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 23**

మండల పరిధిలోని కొత్త వెంకటగిరిలో కేరళలో డిసెంబర్‌లో జరుగుతున్న అఖిల భారత మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటానికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఇచ్చిన రాత పూర్వక హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తుందని, ఇచ్చిన హామీలను అమలుచేసే వరకు మరో రైతాంగం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని డిసెంబర్‌లో కేరళలో జరగబోయే అఖిల భారత రైతు సంఘం మహాసభలో భవిష్యత్ పోరాటాలపై దిశా నిర్దేశం చేయటానికి కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ఈ మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ రైతులు తమ వంతు సహకారం అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తాతా భాస్కర్‌రావు, గుంటుపల్లి వెంకటయ్య, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, చల్లా నాగేశ్వరరావు, దిరిశాల కృష్ణయ్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని బుధవారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఏళ్లు గడిచిన కూడా ఇప్పటివరకు ఓ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో వేలాది మంది పేదలు అనేక సంవత్సరాలుగా ఇంటి స్థలాలు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తూ అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎనిమిదిన్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికీ కూడా డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా నిర్మించని పరిస్థితి ఉందని అన్నారు. నర్సంపేట పట్టణంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కడుతామని శంకుస్థాపన చేసి భూమిలో ప్రజలకు అవసరాలకు ఉపయోగపడే ఆసుపత్రికి కడుతున్నందున సంతోషిస్తూన్నామని, కానీ మిగాతా మిగిలిపోయినటువంటి భూమిలో డబుల్ బెడ్ రూమ్‌లు కటించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది పేదలు ఇఇంటి స్థలాలు ఉన్నప్పటికీ వారికి కట్టుకునే స్థోమత లేక ఇల్లు నిర్మించుకోకుండా పూరి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు. మొదటగా ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షలు ఇస్తామని చెప్పి అసెంబ్లీలో మూడు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఏఒక్కరికి కూడా మూడు రూపాయలు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా, ప్రజా సంఘాల జిల్లా నాయకులు బోళ్ల సాంబయ్య, చింతకింది తిరుపతి, గడ్డమీది బాలకృష్ణ, పుచ్చకాయల నరసింహారెడ్డి, సింగారపు బాబు, మొలుగూరి రాజు, అనిల్, ఎండీ ఫరీదా, విజయ, స్వప్న, కార్తీక్, నాగమణి, వీరన్న, గణేష్, విజయలక్ష్మి, నరసింహారాములు తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నర్సంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త**

పట్టణంలోని 24వ వార్డులో నివసిస్తున్న కడివెండి సదానందం లక్ష్మి నరసింహాచారి తల్లి కడివెండి లక్ష్మీబాయి 14 నవంబర్ 2022 రోజున మరణించగా వారి కుటుంబానికి మానసికమైన ధైర్యాన్ని ఆ కుటుంబానికి దేవుడు తోడుగా ఉండాలని కోరుకుంటూ 24వ వార్డు కౌన్సిలర్, టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 24వ వార్డు టీఆర్ఎస్ అధ్యక్షుడు పెరమండ్ల రవి, ఉపాధ్యక్షుడు పడిశాల స్వామి, ప్రధాన కార్యదర్శి కిస్టోజు సాంబమూర్తి, పొనుగోటి ఉమా, పొనుగోటి రమేష్, శ్రీనాథ్, శ్యామల, లలిత, మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## శీతాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

**నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**

గత 15 రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి శీతాకాలం తీవ్రత ఎక్కువ ఉండటంతో వృద్దులు, చిన్నపిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని మేడపల్లి వైద్యాధికారి, నల్లబెల్లి ప్రాథమిక వైద్యశాల ఇన్‌చార్జి వైద్యాధికారి కే.శశికుమార్ పేర్కొన్నారు. వృద్దులు, ఆస్తమా వ్యాధిగ్రస్తులు, చిన్నపిల్లలు చలితీవ్రత దృష్ట్యా వెచ్చగ ఉండే ప్రదేశంలో ఉండటంతో పాటు శ్వటర్, తల మఫ్యూలర్, కుల్లా ధరించి ఇంట్లోనే ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉదయం పది గంటలు దాటిన తర్వాతే బయటికి వెళ్లాలని సాయంత్రం ఐదు గంటల లోపే ఇల్లు చేరుకోవాలన్నారు. జ్వరం, దగ్గు, జలుబు, శాస్వ సంబందించిన ఇబ్బందులు ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి తగు చికిత్స పొందాలన్నారు.

## కలకొడిమలో పంటల నమోదును పరిశీలించిన వ్యవసాయాధికారులు




**తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 23**

మండల పరిధిలోని కలకొడిమలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల నమోదు పరిశీలనలో భాగంగా జిల్లా వ్యవసాయ అదికారి బి సరిత, మండల వ్యవసాయాధికారి తాజుద్దీన్‌తో కలసి సమారు 20 సర్వే నెంబర్లలోని వివిద పంటలను స్తానిక రైతులతో కలసి పరిశీలించారు. మిర్చి పంట, మొక్కజొన్న పంటలను పరిశీలించి వివిధ పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు వివరించారు. వరి కోత పూర్తయిన రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం లోపే తేమ వచ్చేలా ఆరబెట్టి, తూర్పారా పట్టి నాణ్యమైన వాటిని మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని, ప్రభుత్వ ప్రకటించిన మద్దతు దర పొందాలని రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో రాజు, వ్యవసాయవిస్తరణ అధికారి నాగేశ్వరరావు, కలకొడిమ రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ హస్సాన్, స్తానిక రైతులు గోపాలకిష్ణ, రంగా, చిన్న నరసింహారావు పాల్గొన్నారు.




## ఆర్టీసీ బస్టాండ్ షాపులపై విజిలెన్స్ దాడులు



**సత్తుపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్న షాపులపై హైదరాబాదు ఆర్టీసీ బస్సు భవన్ నుంచి వచ్చిన విజిలెన్స్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో అద్దెలకు తీసుకొని వివిధ రకాల షాపులు నిర్వహిస్తున్న యజమానులు ఎంఆర్‌పీ ధరలకు మించి అధిక రేట్లకు అమ్ముతున్నారని ఫిర్యాదులు రావడంతో హైదరాబాదుకు చెందిన విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ ఎస్‌కె. సుహాన్ పాషా ఆధ్వర్యంలో బృంధం శ్రీనివాస్, రవీంధర్‌రావు, తిరుపతి, నాగేశ్వరరావులు సత్తుపల్లి, అశ్వారావుపేట, వీఎం బంజర్ బస్టాండ్‌లోని షాపులలో తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ టీమ్ తనిఖీలలో వినియోగదారులు చేసిన ఫిర్యాదుల ప్రకారం అధిక ధరలకు అమ్ముతున్నట్లు నిర్ధారణ కావడంతో అశ్వారావుపేటలో రూ. 14 వేలు, సత్తుపల్లిలో రూ.3 వేలు, విఎం. బంజర్‌లో రూ. 1500 చొప్పున స్టాల్స్‌కు పై విజిలెన్స్ బృంధం జరిమానా విధించడం జరిగింది.

## జేవీఆర్ విద్యార్థులకు జానపదకళలపై అవగాహన



**సత్తుపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:**

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన తెలుగు విభాగంలో తృతీతయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు జానపద కళలపై ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు సూచనల మేరకు క్షేత్ర స్థాయి పర్యటనకు తీసుకెళ్లడం జరిగింది. చెరుకుపల్లి పంచాయతీ, తురకులగూడెం గ్రామంలో ఉన్న జానపద కళాకారులైన కొమ్ము, కోయ నృత్య కళాకారుల వద్దకు విద్యార్థులను తీసుకెళ్లడం జరిగింది. విద్యార్థులకు జానపద కళలపై అవగాహన కల్పించడానికి వారి జీవన విధానం, జానపద కళల ప్రాధాన్యత, తెలుగు సాహిత్యంలో కొమ్ము, కోయ నృత్య కళాకారుల ఉనికి మరియు ఆచార వ్యవహారాలు, కళ ప్రాధాన్యత గురించి కళాకారుల నుంచి వివరాలు సేకరించి వారితో కొమ్ము కోయ నృత్య ప్రదర్శనలను కలిసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యమ్రకంలో తెలుగు అధ్యాపకురాలు డా. ఎం. మాధవి, జి. విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## రేంజర్ మృతికి ఎమ్మెల్యే సండ్ర సంతాపం

**సత్తుపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గొత్తి కోయల దాడులలో మరణించిన ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు మృతి పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబాకి ప్రగఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పోడు భూముల పై సానుకూలంగా స్పందిస్తూ సామరస్యంగా భూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో విధి నిర్వహణలో ఉన్న ఫారెస్ట్ రేంజర్‌పై దాడికి పాల్పడి మృతికి కారణమైనటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని నేరస్థులకు శిక్ష పడే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రేంజర్ శ్రీనివాసరావు కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ. 50 లక్షలు ప్రకటించడంతోపాటు, కుటుంలో ఒకరికి ఉద్యోగం మరియు రేంజర్ శ్రీనివాస్‌కు విధి నిర్వహణలో అందేటువంటి వేతనం ప్రతి నెల ఆ కుటుంబానికి అందే కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించడం హర్షించదగిన విషయమన్నారు. రేంజర్ పార్థీవ దేహాన్ని అధికారికంగా అన్ని లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే సండ్ర అన్నారు.

## రాజ్యాంగ అమలు రోజును విజయవంతం చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ అమలులోకి వచ్చిన నవంబర్ 24వ తేదిని అన్ని వర్గాల ప్రజలు పండుగలా జరుపుకొని విజయవంతం చేయాలని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పరికి కోర్నెల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేదావి అంటరానితనం అస్పృశ్యత నివారణ కోసం ఉద్యమించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నవంబర్ 26న అమల్లోకి వచ్చిందని దీనిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించబడుతాయని ఈ సమావేశానికి అధికారులు, అనాధికారులు, దళిత, బీసీ, మైనార్టీ, సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పౌష్టికాహారంతోనే బాలికల ఎదుగుదల



నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

బాలికలు నిత్యం పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన ఎదుగుదల ఉంటుందని స్త్రీ వైద్య నిపుణురాలు సంధ్యారాణి పేర్కొన్నారు. మండలంలోని నందిగామ పాఠశాలలో బుదవారం సఫల భారత ఫౌండేషన్ హన్మకొండ లక్ష్మినర్సింహవైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకుబ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో బాలికలకు అన్ని రకాల ఉచిత పరీక్షలు నిర్వహించి మందుల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యురాలు సంద్యారాణి మాట్లాడుతూ బాలికలు పౌష్టికరమైన ఆహారం తీసుకోవడంతో పాటు తరుచు వ్యాయామం చేయాలని తద్వారా శరీర పటిష్టత సంపూర్ణ ఆరోగ్యం కలుగుతాయని దీంతో చదువుల్లో, ఆటల్లో చురుకుగా పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం 8, 9వ తరగతిలో బాలికలకు పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు అందజేసి పలు సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు తేజా, సౌజన్య, స్థానిక సర్పంచ్ నాగులగాని సలేంద్ర నాగేశ్వర్‌రావు, ఫౌండేషన్ ఫౌండర్ రిటైర్డ్ ఎంఇవో శ్యామ్‌సుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో తెలంగాణ ముందుంజ



నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

దేశంలోనే ప్రజలకు అందించే సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామానికి చెందిన పొన్నాల హరీష్, అరవింద్ అనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుదవారం ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో యువత ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊరటి అమరేందర్, క్లస్టర్ ఇన్‌చార్జి మామిండ్ల మోమన్‌రెడ్డి, గందె శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలి

నల్లబెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

విద్యార్థులు విద్యనభ్యాసిస్తూ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. ఇటీవల జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో జరిగిన చెకుముఖి టాలెంట్ పోటీలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలైన విద్యార్థులకు దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి అధ్యక్షతన బుదవారం నిర్వహించారు. తహసీల్దార్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంగా పోటితత్వంతో ఇటు చదవుల్లో అటు ఆటల్లో ముందుకు రావాలని దీంతో పాఠశాలతో పాటు ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. సైన్స్ చెకుముఖి టాలెంట్ టెస్ట్ పోటీల్లో విద్యార్థులు విజయం సాధించడం అభినందనీయమన్నారు.

## విద్యార్ధులు ప్రదర్శన



నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:

ఈ నెల 25వ తేదీన హలో నిరుద్యోగి, ఛలో డిల్లీ (పార్లమెంట్ మార్చ్) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్దులు బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు పోస్టర్లను విడుదల చేసారు. అనంతరం నినాధాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, నేలకొండపల్లి మండల కమిటి అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సహయ కార్యదర్శి ఆలేటి మహేష్ , నాయకులు పెద్దపాక నాగరాజు, బాలిన కృష్ణంరాజు, మాతంగి అన్వేష్, గోపి, సాయి, డేవిడ్, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సెమినార్‌ను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:



ఈ నెల 25వ తేదీన మూటాపురం గ్రామం నందు జరిగే మండల స్థాయి సెమినార్‌ను, డిసెంబర్ 29,30,31 తేదీలలో ఖమ్మం నగరంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలను జయంప్రదం చేయాలని సిపిఎం మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. బుధవారం మూటాపురం, రాజేశ్వరపురం, చెన్నారం, అమ్మగూడెం, కొరట్లగూడెం, కోనాయిగూడెం, ఆరెగూడెం గ్రామాలలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అలాగే, ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఆయన కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి అధ్యక్షుడు కేవి రామిరెడ్డి, రైతు సంఘం మండల కమిటి అధ్యక్షుడు ఇంటూరి శేఖర్, ఐద్వా జిల్లా నాయకులు బెల్లం లక్ష్మి, సిపిఎం మండల నాయకులు దేగల వెంకటేశ్వరరావు, ఏలూరి రంగారావు, గుగులోత్ వీరునాయక్, ఏలూరి రామారావు, మందుల లక్ష్మయ్య, చావా లెనిన , తాళ్ళూరి శ్రీను, చావా రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ అభియాన్ పరిశీలించిన కేంద్ర బృందం



తిరుమలాయపాలెం,నవంబర్ 23, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కొక్కిరేణి, బీరోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మధ్యాహ్న భోజనం పోషన్ అభియాన్ నిర్వహణను కేంద్ర పరిశీలక బృందం బుధవారం సందర్శించారు. దీఇలో భాగంగా మధ్యాహ్నం భోజన అమలు తీరు మరుగుదొడ్లు నిర్వహణపై సంబంధిత ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ నకమిటీ వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్బంగా విద్యార్ధుల తల్లిదండ్రులతో వారు మాట్లాడుతూ.... మధ్యాహ్నం భోజనం అమలులో ఏవేని లోపాలు ఉంటే తెలపాలని తద్వారా సవరించుకునే అవకాశం ఉంటందన్నారు. అనంతరం పాఠశాలలోని వంట పాత్రలను, గదులను, వంట చేసే ప్రదేశంలోని పరిశుభ్రతలను పరిశీలించి విద్యార్ధిని, విద్యార్ధుల యొక్క ఎత్తు, బరువు, ఆరోగ్య స్దితులను బృందంలోని వైద్యులు పరిశీలించారు. ఈ పరిశీలనలో కేంద్ర పరిశీలన బృందం డా॥ ఏ లక్ష్మయ్య (సీనియర్ సైంటిస్ట్ ఐసీఎంఆర్ – జాతీయ పోషకాహార సంస్థ), డా॥ ఆర్లప్ప రామకృష్ణ, నీరజ, శ్రీను, అన్వర్ పాషా, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ యాదయ్య, ప్రధానోపాద్యాయులు వి శివకుమార్, కె సతీష్ రాజు, వి బిక్షంలు పాల్గొన్నారు.




## రైతులు నాణ్యమైన పంట దిగుబడులు పొందాలి



నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:

ప్రస్తుతం వరి పంట కోత దశలో ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు పాటించి, నాణ్యమైన పంట దిగుబడులు పొందాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. బుధవారం భైరవునిపల్లి గ్రామంలోని వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ అకాల చిరుజల్లులకు మానిపండు తెగులు, కంకినల్లి వంటి చీడపీడలు వరి పంటను ఆశించే అవకాశం ఉన్నందున రైతులు పురుగు మందులు పిచికారీ చేయాలని ఆయన చెప్పారు. అలాగే, వరి కోత నూర్పిడి అయిన వెంటనే ధాన్యంను ప్లాస్టిక్ పట్టాల పై ఆరబెట్టి గింజరంగు మారకుండా చూసుకోవాలని ఆయన చెప్పారు. అంతే కాకుండా ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తేమశాతం 17 శాతం వచ్చే వరకు ఎండబెట్టి ఇతర వ్యర్ధ, పక్వానికిరాని బెరుకుల గింజలను తీసివేసి నాణ్యమైన ధాన్యంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళ్ళి తగిన మద్దతు ధర పొందాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా భైరవునిపల్లి గ్రామంలో పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అలాగే, కోనాయిగూడెం గ్రామంలో పంటల నమోదు కార్యక్రమాన్ని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్‌వికె నారాయణరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు బి.శశిరేఖ, ఏ.అరవింద్, బి.అవినాష్ , గ్రామ కోఆర్డినేటర్ బొల్లం సత్యనారాయణ, రైతులు రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటో,వీడియోగ్రాఫర్‌ల వనభోజన మహోత్సవం



నేలకొండపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:

కార్తీకమాసంను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి గ్రామ సమీపంలోని బౌద్దస్థూపం వద్ద మండల ఫోటో,వీడియోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్‌లు, వీడియోగ్రాఫర్‌లు వనభోజన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఫోటో,వీడియోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, కార్యదర్శి కొమ్మూరి నరేష్, కోశాధికారి వల్లాల ఉపేందర్, జిల్లా నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, నోముల నగేష్, సంఘం సభ్యులు దండా శ్రీనివాసరావు, రామగిరి రవి, కొత్తకొండ వెంకట్, దండా సత్యనారాయణ, పొట్టపింజర ఆదాం, మారగాని పద్మారావు, షేక్.మౌలానా, మాగం వెంకన్న, సిద్దల శ్రీను, కందికొండ శ్రీనివాసరావు, తాతా హనుమంతరావు, నవీన్, సుబ్బారావు, జనార్దనరావు, అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారిపై దాడి చేసిన ఎమ్మెల్యేను కఠినంగా శిక్షించాలి

తిరుమలాయపాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త :

ఉమ్మడి మహబూబ్‌నగర్ (ఇన్‌చార్జ్) ఆర్పీవో, నాగర్ కర్నూలు ప్రభుత్వ కళాశాల ప్రధానాచార్యులు వెంకటరెడ్డిపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ దాడి చేయడాన్ని మండల కార్యదర్శి కే సతీష్‌లు బుధవారం తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ అధికారిపై చొక్కా పట్టుకుని భౌతిక దాడికి దిగటంతో పాటు అనాగరిక భాషలో దుర్భాషలాడిన ఎమ్మెల్యేపై కేసు నమోనదు చేసి కఠినంగాశిక్షించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజన విరామం సమయంలో ఉపాధానయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు కేశ్య, ఉప్పలయ్య, లక్ష్మి, అనిత, జయశ్రీ, వేణు, రంజిత్, లీలా, రుబీనా, సల్మా సుత్తానా, శ్రీనివాసరావు, కృష్ణవేణి షమ, అనితారాణి, రాఘవ, శ్రీదేవిలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను చదువుల్లో ప్రోత్సహించాలి

**మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్23ః

తల్లిదండ్రులు పిల్లలను ఎంతగా ప్రోత్సహిస్తే అంత పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన బుధవారం తన కార్యాలయంలో సింగరేణి ఉద్యోగుల కుమారుల చదువుల కోసం ప్రోత్సాహక పురస్కారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీకేఓసీ-4లో వెల్డర్‌గా విధులు నిర్వహిస్తున్న గర్జల రాజు కుమారుడు గర్జల కిరణ్‌కుమార్, పీకేఓసీ-2లో ఈపీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న చెరుకు వెంకటేశ్వర్లు కుమారుడు చెరుకు సూర్యతేజలకు బీటెక్ చదువుతున్న సందర్భంగా ఇరువురికి ప్రోత్సాహకంగా ఒక్కోక్కరికి రూ.1లక్ష చొప్పున నగదు పురస్కారం అందజేసినట్లు తెలిపారు.



ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల చదువుతోపాటు వాళ్లు రాణిస్తున్న రంగాల్లో ప్రోత్సహించి అవసరమైన సహకారం అందజేయాలన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణి ఉద్యోగుల పిల్లల ప్రతిభను గుర్తించి వారి చదువుల కోసం ప్రోత్సాహక పురస్కారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, విద్యార్ధుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేల తాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# ఒత్తిడిలో బాల్యం

**ప్రవేటు బడుల్లో స్థాయికి మించి సిలబస్**

**ఆటా,పాటలకు దూరం**

**ప్రభుత్వ బడుల్లో కాస్త నయం**

**చిన్నారుల్లో పెరుగుతున్న అనారోగ్య సమస్యలు**



**కరకగూడెం,ప్రభాతవార్త:**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే చుట్టూ ఉన్న వ్యక్తులతో పోటీ పడుతూ పరుగులెత్తితే గాని అనుకున్న లక్షాలకు చేరుకొని పరిస్థితులు నెలకొన్నాయి.ప్రతీ రంగంలో పోటీ తీవ్రమై ఒకరికి మించి మరొకరు తమ మనుగడ కోసం పోటీ పడుతున్నారు. ఇందుకు విద్యారంగం సైతం మినహాయింపు ఏమీ కాదు.వ్యాపారాత్మకంగా మారిన తర్వాత కార్పోరేట్ శక్తులు విద్యారంగ స్వరూపాన్నే సమూలంగా మార్చివేశాయి.దీంతో వివిధ విద్యాసంస్థల మధ్య విపరీతమైన పోటీ పెరిగింది.ఫలితంగా విధ్యార్ధులు రోజురోజకు వత్తిడితో కూడిన విద్యను నేర్చుకోవాల్సి వస్తుంది.అలాగే తల్లి దండ్రుల వైఖరి కూడా మరోకారణం.తమ చుట్టూ ఉన్నవారిలో ఎవరో ఒకరు గొప్ప విజయం సాదిస్తే తమ పిల్లలు సైతం అలాగే ఉండాలని వారిపై లేనిపోని ఒత్తిడిని పెంచుతున్నారు.ఈ నేపథ్యంలో ఎంతో ఉల్లాసం ఆడుతూ పాడుతూ గడపాల్సిన చిన్నారుల బాల్యం భారంగా గడుస్తుంది.

**ప్రైవేటు బడుల్లోనే ఒత్తిడి అధికం**

ప్రభుత్వ బడులతో పోల్చి చూస్తే ప్రైవేటు స్కూళ్లలో విద్యార్దులపై ఒత్తిడి అధికంగా ఉంటుంది.అందకు అనేక కారణాలు ఉన్నాయి. ప్రభుత్వ బడుల కంటే అదనంగా తరుగతులను నిర్వహించడంతో పాటు ఆటాపాటలకు సైతం దూరంగా ఉంటున్నారు. ముఖ్యంగా 9.10 తరగతి విద్యార్దుల కైతే సెలవు రోజుల్లో సైతం తరగతులు నిర్వహిస్తూ వారికి విశ్రాంతి లేకుండా చేస్తున్నారు.దీంతో వారు మానసికంగా తీవ్రంగా ఒత్తిడికి గురవుతున్నారు అదనపు తరగతుల నిర్వాహనతో పెద్దగా ప్రయోజనం కూడా ఏమీ ఉండదని మానసిక నిపునులు సూచిస్తున్నారు.

**మొబైల్ ఫోన్లపై ఆసక్తి**

కరోనా కాలంలో ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే అన్‌లైన్ క్లాసులు వినాల్సిరావడంతో విద్యార్ధులు క్రమంగా మొబైల్ ఫోన్లకు అలవాటు పడ్డారు.దీని ప్రభావం తర్వాత కాలంలో కూడా కొనసాగుతుంది.అన్‌లైన్ తరగతులు ముగిసి పోయినా తర్వాత కూడా పలువురు పిల్లలు స్కూల్ అయిపోయాక ఇంట్లో మొబైల్స్ కోసం పేచీ పెడున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. విపరీతమైన మొబైల్ ఫోన్ల వాడకంతో చిన్నతనంలోనే దృషి సంబంధ సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని వైధ్యులు అంటున్నారు.

**శారీరక మానసి వికాసంపై ప్రభావం**

స్థాయికి మించిన సిలబస్ ఆటా,పాటలు,క్షేత్ర పర్యటనలకు ఏమాత్రం అవకాశం లేకుండా పోవడం,అదనపు తరగతుల నిర్వాహణ పేరిట పాఠశాలల్లోకి ఎక్కవ సమయం గడపాల్సి రావడం,ఒత్తిడితో కూడిన ఇంటిపనితో విధ్యార్థులకు బాల్యం భారంగా గడుస్తున్నది. దీంతో వారి శారీరక,మానసిక ఎదుగుదలపై ప్రభావం పడుతుంది.కేవలం మార్కుల సాదనే ధ్యేయంగా కష్టపడాల్సి రావడంతో పిల్లలు సహజ నైపుణ్యాలను కోల్పోతున్నారు.

**ప్రభుత్వ బడులే కాస్త నయం**

ప్రైవేటు స్కూళ్లతో పోలిస్తే ప్రభు త్వ బడు ల్లోనే విద్యా ర్ధులకు కాస్త ఉపశమనం లభిస్తుంది. కేవలం ప్రభుత్వం రూపొందించిన సిలబస్‌నే బోధించే అస్కారం లేదు.ఉదాహారణకు హిందీ సబ్జెక్టును ప్రైవేటు స్కూళ్లలో 2.3వ తరగతుల నుంచే బోదింసుడ్తంగా ప్రభుత్వ బడుల్లో 8వ తరగతి నుంచి బోదిస్తున్నారు.ఇది విద్యార్ధులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుంది.ప్రభుత్వ బడుల్లో కొన్ని శాఖల సమస్యలు ఉన్నా విద్యార్ధులకు ఒత్తిడిలేని విద్య ఉంటుంది.

**ఆటలు ఉంటే బాగుటుంది**

**జుబేరియ 8వ తరగతి విద్యార్థి**



ఉదయం నుంచి సాయ ంత్రం వరకు పాఠాలు వినడం, ఇంటికొచ్చాక హోంవర్క్ చేయడం ఇదే మా రోజువారీ దిన చర్య ఆటలు ఆడుకోవాలని ఉన్నా సమయం ఉండడం లేదు.సెలవు దినాల్లోనూ ఇంట్లోనే ఉడాల్సి వస్తుంది

**ఒత్తిడి చేయవద్దు**

**పి గంగరాజు ప్రభుత్వ ఉపాధ్యాయులు**



విద్యార్థుల మార్కుల కోసం తల్లి దండ్రులు వత్తిడి చేయవద్దు. ఒక్కక్కరిలో ఒక్కోరకమైన నైపుణ్యం ఉంటుంది. తల్లి దండ్రుల అభిప్రాయాలను పిల్లలపై బలవంతంగా రుద్దవద్దు. స్వేచ్ఛగా చదువుకోనిస్తేనే మంచి ఫలితాలు వస్తాయి.అలాగే పిల్లల చేత దగ్గరుండి హోంవర్క్ చేయించాలి.పిల్లలు చదువుకునే టప్పుడు వారు మొబైల్స్ వాడడం,టీవీ చూడడం లాంటివి ఆపేయాలి.పిల్లల సందేహాలు తీర్చాలి వీలున్నప్పుడు బైయటికి తీసుకేళ్లాలి..


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సత్తుపల్లి రూరల్,
కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్,
వేంసూరు, ఇల్లందు రూరల్

సంప్రదించాల్సిన చిరునామా

బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003364

బ్యూరో చీఫ్
సెల్ : 9059102555